

రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 44

సహర్
ఉ॥ 04 : 50

## ప్రతీ గ్రామానికి తాగునీటి సరఫరాకు కార్యాచరణ రూపకల్పన

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



2వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 02, ఏప్రిల్ 2024 | 16 పేజీలు



# అక్కడ ఆయనే.. పవర్ ఫుల్

2వ పేజీలో...

### ఎంఎల్‌ఏనే పట్టించుకోడు

ప్రతిపక్షానికే మద్దతుదారుడు
ఆదివాసీలను వాడుకుంటూ..
గిరిజనేతరులతో ఆడుకుంటూ...
లక్షల్లో వెనకేసుకుంటూ...
లక్షణంగా సంపాదించేస్తున్నాడు
ప్రభుత్వభూమంటూ బోర్డు..
ఆయన జేబుల్లోకేమో డబ్బు
జిల్లాలో ఓ తహశీల్దార్‌కి
అవినీతి జబ్బు

**ఆయనో తహశీల్దార్... అడ్డదారి సంపాదన కోసం ఏ చిన్న అవకాశం వచ్చినా అస్సలు వదులుకోడు.. ఓవైపు తనకు తానే నిజాయితీ పరుడుననే ప్రచారం చేసుకుంటూ మరోవైపు దొడ్డిదారి రాబడిని రాబట్టుకోవడంలో రాణిస్తూ పోతున్నాడు.అందుకోసం ఆదివాసీ చట్టాన్ని అనుకూలంగా మార్చుకుంటున్నాడు.1/70 చట్టాన్ని తనకు కాసులు కురిపించే చుట్టంగా మార్చుకున్న ఆయన ఆ మండలంలో చేస్తున్న బరితెగింపు చర్యలపై తీవ్రనిరసనలు వ్యక్తమౌతున్నాయి.**

భద్రాద్రికొత్తగూడెం క్రైంబ్యూరో, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెంజిల్లా...అవినీతి పరంగా అన్నిరంగాల్లో ఆరితేరుతోందనే ప్రచారంలో ఉంది. నిత్యంజిల్లాలో జరుగుతున్న పరిస్థితులను చూస్తే పాలనావైఫల్యం ఏస్థాయిలో ఉందో అర్థంఅవుతోంది.ప్రధానంగా అవినీతి పరులకు,అడ్డదారి అధికారులకు ఈజిల్లా వరంలామారిందనే భావన ప్రజల్లో నెలకొంది.అలాంటి ఈజిల్లాలో ఓ తహశీల్దార్ స్థాయికిమించిచేస్తున్న అవినీతిదందా చర్చనీయంశంగా మారుతోంది. ఎన్నికలకు ముందు ప్రస్తుతం

# పైరవీలు ఫుల్... విద్యాబోధన నిల్

ఖమ్మం ప్రభాతవార్త : విద్యాబోధన చేసి పది మందికి మార్గదర్శకంగా ఉండాల్సిన కొందరు ఉపాధ్యాయ సంఘాల నేతలు అడ్డదారులే ఆసరాగా ఎంచుకొని రాజకీయ నేతలను తలదన్నే రీతిలో పైరవీలు సాగిస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాల యాన్నే అడ్డాగా ఎంచుకొని ఉపాధ్యాయుల కు అండగా నిలుస్తున్నామంటూ పైకి ప్రచారం చేపడుతూ తెరచాటున పైరవీలు సాగిస్తున్నారు. బడికి వెళ్లాల్సిన ఈ నేతలు ఆక్షాయలకే వెళ్లడం లేదు. ప్రధానోపాధ్యాయులను, ఎండివోలను బెదిరింపులకు పాల్పడుతూ డిఈవో వద్దనే తన లాబింగ్‌ను కొనసాగిస్తున్నారు.అమాయక ఉపాధ్యాయులకు ఏ చిన్నపాటి సమస్య వచ్చిన అక్కడ గద్దల్లా వాలిపోతున్నారు. మీ సమస్యకు పరిష్కారం లభిస్తుందని నమ్మబలుకుతూ వారికి చేతిసమురు వదిలే విధంగా లాబింగ్ సాగిస్తున్నారు.



మధ్యపేజీలో...

అమాయక ఉపాధ్యాయులే టార్గెట్
అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తున్న వైనం
డిఈవో కార్యాలయంలో వద్ద తిష్టవేసిన ఉపాధ్యాయ సంఘాల నేతలు




## ఎన్నికల ట్రైనింగ్ సెంటర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

ఖమ్మం ప్రభాతవార్త:

పోలీంగ్ రోజున చేయవలసిన విధులు, బాధ్యతలపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పూర్తి అవగాహన కలగాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు.సోమవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాలలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, బాధ్యతలపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పాలేరు, మధిర, సత్తుపల్లి సెగ్మెంట్‌ల,ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాలలో ఖమ్మం, వైరా నియోజకవర్గా పివో, ఏపీవోలకు శిక్షణ కార్యక్రమ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ రోజున నిర్వహించే విధులపట్ల ఈవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని తెలిపారు.పోలింగ్ ఏజెంట్లకు సీక్రెసి ఓటింగ్, పోలింగ్ నియమాలపై

2లో...








16 లో..

చెరువు శిఖానికి పట్టా ఇచ్చి రక్షణ కల్పించారు
ఆక్రమణ దారుల జేబులో కక్కుర్తి అధికారులు

# చెరువును మింగినా.. కన్నెత్తి చూడరా!

చింతకాని, ప్రభాతవార్త ః

అధికారులు కొన్ని సందర్భాల్లో నిద్ర నటించినా పర్వాలేదు.. కానీ ఇక్కడి అవినీతి అధికారులు కొందరు ఏకంగా గుడ్డితనాన్ని ప్రదర్శిస్తున్నారు. పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎకసక్యాలాడిందన్న సామెత ఇక్కడి చెరువును ఆక్రమించిన అక్రమార్కుడి విషయంలో సరిగ్గా సరిపోతుంది... కాసులకు కక్కుర్తి పడి ఏకంగా చెరువు శిఖానికే పట్టాదారు పాసుబుక్కులు ఇచ్చారు... అందుకే అక్రమార్కులు తమ అక్రమాన్ని నిలదీసే వారిని అస్సలు లెక్కచేయడం లేదు. తమకు పాసుబుక్కులు ఉన్నాయని తమను ఎవరూ కదిలించలేరని బహిరంగంగానే ప్రశ్నించే వారికి సవాళ్లు విసురుతున్నారు. ఎప్పుడో తొమ్మిది ఏళ్ళ నాడు ఖమ్మంలో మాజీ సైనికుల కుటుంబాలకు , స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు కేటాయించిన అసైన్డ్ పట్టా భూములను వారు వేరే వారికి విక్రయించారని వెనక్కి తీసుకుం టున్నారు. బుల్డోజర్లు పెట్టి కట్టడాలను కూల్చి స్వాధీనం చేసుకున్నారు అధికారులు. మరి చింతకాని మండలంలో చెరువు మధ్యలో ఫెన్సి ంగ్ వేసి దర్జాగా కబ్జా చేస్తే ఎందుకు పట్టించుకోరు. కదిలించలేరని సవాళ్లు విసురుతున్న వాడి జోలికి ఎందుకు వెళ్లడం లేదు. ఆ ఆక్రమణదారి జోలికి వెళ్లాలంటే అధికారులకు ఎందుకు భయం..!. పత్రికల్లో వరుస కథనాలు వచ్చినా స్పందించడానికి ఎవరు అడ్డొస్తున్నారు ... మండలంలో ఎక్కడ పదిమంది కూడినా చెరువు ఆక్రమణ పైనే చర్చించుకుంటున్నారు...జిల్లా కలెక్టర్ కన్ను ఎర్ర చేస్తే అసలు విషయం బయటకు వస్తుంది...

# అక్కడ ఆయనే పవర్‌ఫుల్

**(మొదటి పేజీ తరువాయి..)**

మంత్రిగా ఉన్న నేతను తీవ్రంగా అవమానించిన నియోజకవర్గంలో ఓ తహశీల్దార్ వ్యవహార్శైలిపై అనేక ఆరోపణలు వస్తున్నాయి. అవినీతి కేరాఫ్ అడ్రస్‌గా పేరున్న ఆయన అడ్డదారి వ్యవహారాల్లో ఆరితేరినవ్యక్తిగా నామకరణం చేసుకున్నారు. అలాంటి ఆయన నియోజకవర్గంకు వచ్చిన అనతి కాలంలోనే ఆదివాసీ చట్టాన్ని తనకు అనువుగా వాడేసుకుంటే లక్షల్లో వెనకేసుకుంటూ అందలాలు ఎక్కేస్తున్నారు. చట్ట పరిరక్షణ కోసం ఆదివాసీ సంఘాలు ఇచ్చే పిర్యాదులను అడ్డంగా పెట్టుకొని ఆ తహశీల్దార్ చేస్తున్న వికృతచేష్టలు వివాదాలకు కేంద్రంగా మారుతున్నాయి. తన పరిధిలో బడాబాబుల, పెద్దపెద్ద వ్యాపారులను లక్ష్యంగా చేసుకొని వారికి సంబందించినవిగా ప్రచారంలో ఉండే (అనధికారింగాక్రయవిక్రయాలు జరిగిన) భూములు వివరాలు తీసుకొని అందులో ఉన్న లొసుగులు అడ్డంపెట్టుకొని వారిని బ్లాక్‌మెయిల్ చేస్తూ డబ్బులు గుంజేపనిలో పడ్డ ఆయన ఎంచక్కా లక్షల్లో వెనకేసకుంటూ ఆస్తులు పెంచుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వభూములంటూ బోర్డులుతన పరిధిలో వ్యాపారులు బడాబాబులు చేతుల్లో ఉన్నాయనుకున్న భూములకు ప్రభుత్వ భూములంటూ ముందుగా బోర్డులు పెట్టేస్తారు. అంతవరకూ ఆహ్వానించదగ్గ హర్షించదగ్గ విషయమే. ఆయన ప్రభుత్వ భూములను కాపాడేస్తున్నారనే భావన వచ్చేలా అక్కడసీన్ క్రియేట్ అవుతోంది. కానీ ఆ తర్వాత జరిగేతంతు మాత్రం లోపాయికారి తంతే. బోర్డులు పెట్టగానే వ్యాపారులు బడాబాబులతో చర్చలు.. సెటిల్‌మెంట్లు. కొంతకాలం సాగదీత. ఆతర్వాత పరిస్దితులు మామూలే. నిజంగా ప్రభుత్వ భూములను కాపాడే నిజాయితీ ఉంటే వాటిని స్వాధీనంచేసుకున్న దాఖలాలు ఉన్నాయా..? వాటికి సంబందించిన నివేదికలు ఉన్నతస్దాయికి వెల్లాయా..? అనేది ప్రశ్నార్ధకమే. కేవలం సెటిల్‌మెంట్ల కోసంమే బోర్డుల సినిమా సెట్టింగ్‌లు ఉంటాయనేది అక్కడ ప్రచారం.

**ఎంఎల్‌ఏకి ఫిర్యాదులుః**

ఈ తహశీల్దార్ భూములు పేరుతో తీస్తున్న అవినీతి సినిమాపై స్దానిక ఎంఎల్‌ఏకు సైతం అనేక ఫిర్యాదులు సైతం అందినట్లుగా సమాచారం. అయితే ఎంఎల్‌ఏ కంటే తానే పవర్‌ఫుల్ అనే భావనలో ఉన్న తహశీల్దార్ అవేమీపట్టించుకోరంట. ఎంఎల్‌ఏ కాదుకదా మంత్రులకు ఫిర్యాదు చేసుకోండంటూ అహంకార పూరితమైన వ్యాఖ్యలు చేస్తున్న ఆయనపై మండలంలో తీవ్రనిరసనలు వ్యక్తం అవుతు న్నాయి. కేవలం తహశీల్దార్ ఎంఎల్‌ఏను సైతం లెక్క చేయకుండా తనదైపశైళిలో అడ్డదారి పనులు చేసుకుంటూ పోతున్నరంటే ఆయన దైర్యం ఏంటో అనే ప్రశ్నలు వ్యక్తంఅవుతున్న నేపధ్యంలో జిల్లాకు చెందిన ఓ ఉన్నతాధికారి మద్దతు ఆయనకు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఆ సపోర్టుతోనే ఆయన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనేది జనం అభిప్రాయం.

# ప్రతీ గ్రామానికి తాగునీటి సరఫరాకు కార్యాచరణ రూపకల్పన

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 1 – ప్రభాతవార్త:**

రానున్న రెండు నెలల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతీ గ్రామానికి, జనావాసానికి తాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రరభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైదరాబాద్‌లోని అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై, వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వేసవి కాలంలో తాగునీటి సరఫరాపై అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకొని సన్నద్ధంగా ఉండి ప్రతీ రోజు తాగునీటి సరఫరాను పర్యవేక్షించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా తాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన పనులు పూర్తి చేశామని, తాగునీటి సరఫరాను పర్యవేక్షించేందుకు మండల, గ్రామస్థాయిలలో ప్రత్యేక అధికారులను నియమించాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. స్థానిక అందుబాటులో ఉన్న నీటి వనరులతో రూపొందించిన ప్రత్యామ్నాయ వ్యవస్థలను వినియోగించుకుంటూ గ్రామస్థాయిలో రానున్న రెండు నెలలకు తాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని సీఎస్ సూచించారు. అనంతరం కలెక్టర్ ప్రియాంక ఆల జిల్లా అధికారులతో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎస్ఈ ఇరిగేషన్ వెంకటేశ్వర్‌రెడ్డి, సీపీవో శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో శిరీష, డీసీహెచ్ఎస్ రవిబాబు, డీఎం సివిల్ సప్లై త్రినాధ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళికతో తాగునీటి సరఫరా చేపట్టాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

**ఖమ్మం, ఏప్రిల్1, ప్రభాతవార్త:-**



రానున్న రెండు నెలలు పాటు పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలని, ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి హైద్రాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు పాఠశాల మౌళిక వసతుల కల్పనపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నూతన కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఇట్టి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాపై అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని సన్నద్ధంగా ఉండాలని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించాలని ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. త్రాగునీటి సరఫరా నిమిత్తం మిషన్ భగీరధ ద్వారా అందుబాటులో ఉన్న వ్యవస్థను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని ఆమె అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన పనులు పూర్తి చేశామని అన్నారు. తాగునీటి సరఫరాను పర్యవేక్షించేందుకు మండలస్థాయిలో, గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. మిషన్ భగీరధ వ్యవస్థ, స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులతో రూపొందించిన ప్రత్యామ్నయ వ్యవస్థలను వినియోగించుకుంటూ గ్రామ్థాయిలో రానున్న రెండు నెలలకు త్రాగునీటి సరఫరా కార్యచరణ రూపొందించుకోవాలని సిఎస్ సూచించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపధ్యంలో భూగర్భజలాలు తగ్గిపోతున్నాయని, పట్టణాలు, నగరాలు, గ్రామీణ ప్రాంతాలలో సైతం ట్యాంకర్లకు డిమాండ్ పెరిగే అవకాశం ఉందని, ట్యాంకర్ బుక్ చేసిన వెంటనే సకాలంలో సరఫరా చేసే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సిఎస్ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి కోతలు జరుగుతున్న నేపధ్యంలో అవసరమైన మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రం లేని కారణంగా రైతులు ప్రైవేట్‌లో తక్కువ ధరకు ధాన్యం విక్రయిస్తున్నారనే మాట రావద్దని సిఎస్ స్పష్టం చేశారు. రాబోయే 4రోజుల్లో 7149 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మన రైతుల వద్ద నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చెక్‌పోస్టులను అప్రమత్తం చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ఎంఢ్ర తీవత్రను దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సరఫరా, టెంట్లు ఏర్పాటు చేయాలని వారు అనానరు. వానాకాలం 2023-24కు సంబంధించి సిఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని , రా రైస్ డెలివరీపై కలెక్టర్‌లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు. అదే విధంగా జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకునిరావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల, మైనర్ మేజర్ మరమ్మత్తులు తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు. వడగాల్పులు వీస్తున్న నేపధ్యంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. వడగాల్పులు గురైన వ్యక్తులకు వెంటనే అవసరమైన ప్రధమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మదుసూదన్‌నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్‌సురభి, ఇరిగేషన్, సిఇ.విద్యాసాగర్, డిఆర్డిఓ సన్యాసయ్య, జెడ్పిసిఈవో వినోద్, ఎస్ఇపిఆర్ చంద్రమౌళిశ్వరరావు, మిషన్‌భగీరథ ఎస్ఇ సదాశివకుమార్, జిల్లా వ్యవసాయశాఖాధికారి విజయనిర్మల, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా మేనేజర్ సివిల్ సప్లయ్స్ శ్రీలత, జిల్లా సహకార శాఖ అధికారి మురళీధర్‌రావు, జిల్లా పంచాయితీ అధికారి హరికిషన్, జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మాలతీ, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ, తదితర జిల్లా అధికారులు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల ట్రైనింగ్ సెంటర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి..)**

వివరించాలని, పోలింగ్ ప్రారంభానికి 90నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంపై వారికి వివరించాలని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ జరపాలని, మాక్ పోలింగులో 50కి తక్కువ కాకుండా ఓట్లు వేయాలని, రిజల్ట్ చూసిన తర్వాత ఈవియం యంత్రాన్ని క్లియర్ చేయాలని అనంతరం అసలైన పోలింగ్‌కు సన్నదం కావాలని సూచించారు. బ్యాలెట్ కంట్రోల్ యూనిట్లు, వి.వి.ప్యాట్లను పోలింగ్ కేంద్రాల్లో అమర్చడంపై అవగాహన ఉండాలన్నారు. హ్యాండ్‌బుక్‌లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, హ్యాండ్‌బుక్‌లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ కవర్స్, మెటీరియల్స్ మాక్‌పోల్ సర్టిఫికేట్ ఇచ్చే విధానంపై ఈవిఎం ంత్రాలతో క్లోజ్ రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై వివిప్యాట్‌లో 7సెకన్లలో వచ్చే స్లిప్స్ పై పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ కంపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనేవారు ఫారం-12ఏ, ఫారం-12 ద్వారా ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికేట్, పోస్టల్ బ్యాలెట్‌లు పొంది, ఖచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్ హెల్ప్‌లైన్, సి-విజిల్‌యాప్‌లను డౌన్లోడ్ చేసుకోవాలని, ప్రజలో ్ల అవగాహన కల్పించాలన్నారు. గత ఎన్నికల అనుభవాల దృష్ట్యా ఏమైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకొని ఎన్నికల నిర్వహణ వందశాతం విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. శిక్షణ కేంద్రాల ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిభిరాలను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించి ఈవియం యంత్రాలతో హాండ్స్ అన్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్‌సురభి, అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, ఎస్డీసి ఎం.రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి.గణేష్, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు జిల్లా ఉపాధికల్పన అధికారి కె.శ్రీరామ్, తహాశీల్దార్లు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బార్ ఆసోసియేషన్ అధ్యక్షుడిగా నేరెళ్ల

**ఖమ్మం లీగల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:-**

ఖమ్మం బార్ ఆసోసియేసన్‌కు గత నెలలో జరిగిన ఎన్నికల్లో ఖమ్మం పట్టణంకు చెందిన నేరెళ్ల శ్రీనివాసరావు భారీ మెజారిటీతో గెలుపొందారు. గత నెలలో జరిగిన ఎన్నికల్లో మొత్తం ఓటర్‌లు 946గాను 757 మంది ఓటర్‌లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. అదే రోజు ఓట్లు లెక్కింపు సందర్భంగా తెలంగాణ బార్ కౌన్సిల్ ఆదేశాలు మేరకు ఓట్లు లెక్కింపు ప్రక్రియను నిలిపి వేశారు. నిన్న బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు మధ్యాహ్నం ఓట్లు లెక్కింపు ప్రక్రియను ప్రారం భించి ఫలితాలను ఎన్నికల అధికారులు ప్రకటించారు. బార్ ఆసోసియేషన్ అధ్యక్ష డుగా నేరెళ్ల శ్రీనివాసరావు తమ సమీప ప్రత్యర్థి కన్నెబోయిన నాగేశ్వరరావుపై 352 ఓట్ల మెజార్టీతో బార్ ఆసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా చింతనిప్పు వెంకటేశ్వరరావు 289 ఓట్ల మెజార్టీతో గ్రంథాలయ కార్యదర్శిగా కన్నెగంటి గోపి 21ఓట్ల మెజార్టీతో గెలుపొం దారు. మిగిలిన పోస్టులకు గత నెలలోనే ఏకగ్రీ వంగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షుడగా కె.ఉపేం ద్రరెడ్డి, జాయింట్ సెక్రటరీగా కండే వెంకటేశ్వ రరావు, కోశాధికారిగా ఎజ్జగాని శ్రీనివాసరావు, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శిగా అలవాల యుగంధర్‌రావు, మహిళా ప్రతినిధిగా తన్నీరు లలితలు ఏకగ్రీ వంగా ఎన్నికైనారని బార్ ఆసోసియేషన్ ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు న్యాయాధికారులను కలిశారు. సోమవారం సాయంత్రం ఎన్నికల అధికారులు నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల అధికారులుగా మారగాని శ్రీనివాసరావు, కూరపాటి శేఖర్‌రాజు, రాయల పావెల్‌లు ఎన్ని కల అదికారులుగా వ్యవహరించారు. నూతన కార్యవర్గ సభ్యులకు పలు వురు సీనియర్ జూనియర్ మహిళా న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

# రూ.1.2లక్షలు నగదు పట్టివేత

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**



మండల పరిది.లోని మోరం పల్లి బంజర గ్రామం లో ఎన్నికల నిబంధనల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్టీ చెక్ పోస్టు వద్ద సోమ వారం వాహన తనిఖీల్లో భాగంగా రూ.1.2లక్షల నగదును పోలీసు లు పట్టుకున్నారు. చెక్‌పోస్టు ఇంచార్జ్ పృద్వీ ఈ నగదు మొత్తాన్ని మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో ఎస్సై నాగభిక్షంకు అందజేశారు. కాగా పట్టుబడిన నగదును పీ.వీ.ఫ్యాషన్స్ యజమాని శశికుమార్ భద్రాచలంకు చెందిన వ్యక్తిని ఎటువంటి పత్రాలు లేకపోవడంతో ఈ నగదును సీజ్ చేసినట్లు తెలిపారు.

# గంజాయి రవాణా అంటూ ఫేక్ కాల్

**- అప్రమత్తమైన పోలీసు అధికారులు**

*చంద్రుగొండ, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:*

చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న బ్లూకోల్ట్ సిబ్బందికి సోమవారం ఒంటిగంట సమయంలో ఒక అపరిచిత వ్యక్తి 100కి డయల్ చేసి భద్రాచలం నుంచి విజయవాడకు వెళ్తున్న భద్రాచలం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో గంజాయి రవాణా అవుతుందని సమాచారం ఇచ్చాడు. దీంతో హుటాహుటిన జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి, చంద్రుగొండ ఎస్సై మాచినేని రవిలు తన సిబ్బందితో నిమిషాల వ్యవధిలోనే



అన్నపురెడ్డిపల్లి మండలం బూరుగుగూడెం జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వదనద కాపు కాశారు. బస్సును ఆపి బస్సులోనే ప్రయాణిస్తున్న ప్రయాణికుల బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించారు. గంజాయి దొరకక పోవడంతో ఫేక్ కాల్‌గా గుర్తించారు. గంజాయి స్మగ్లర్ల పోలీసులను తప్పుదోవ పట్టించి మరోసారి



రవాణా చేసేందుకు ఎత్తుగడ వేస్తున్నారు. గంజాయి రవాణా జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి అనుమానం వచ్చిన ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానం వస్తే స్టేషన్‌కు తరలించాలని సీఐ ఇంద్రసేనారెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# ఆటోను ఢీకొన్న సిలిండర్ గ్యాస్ వ్యాన్

**రోడ్డు ప్రయాధంలో ముగ్గురికి గాయాలు**

**ముగ్గురికి గాయాలు...**

**ఒకరికి తీవ్ర గాయాలు...**

**ఆస్పత్రికి తరలింపు...**

*కారేపల్లి,ఏప్రిల్ 1,, ప్రభాతవార్త :*

ఇల్లందు ఖమ్మం రహదారి మార్గంలో కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఎదురెదురుగా వస్తున్న గ్యాస్ బండి ప్యాసింజర్ ఆటో ఢీకొన్న ఘటనలో ముగ్గురికి గాయాలు కాగా అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. సింగరేణి మండల పరిధిలోని క్రాస్ రోడ్ సమీపంలో సోమవారం క్రాస్ రోడ్ నుంచి వెళ్తున్న గ్యాస్ బండి ఆసుపత్రికని కొత్తతండా నుండి ఖమ్మం ఆస్పత్రికి ముగ్గురు కుటుంబ సభ్యులతో వెళుతున్న ప్యాసింజర్ ఆటో ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఢీ



కొట్టిన ఆటో బోల్తాపడగా అందులో ప్రయాణిస్తున్న కుటుంబ సభ్యులతో వెళుతున్న ప్యాసింజర్ ఆటో ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఢీ కొట్టిన ఆటో బోల్తాపడగా అందులో ప్రయాణిస్తున్న కుటుంబ సభ్యులు అజ్మీర



భీముడుకి తీవ్ర గాయాలు కాగా అతని కుమారుడైన ఆటో డ్రైవర్ నాగరాజు, తీవ్ర గాయాల పాలైన భీముడు భార్య మారోనికి గాయాలయ్యాయి. ప్రమాదాల్లో గ్యాస్ బండి ముందు బాగా నుజ్జు నుజ్జు కాగా ఆటో కూడా అద్దాలు పగిలి ధ్వసమైంది. వెంటనే గాయపడిన వారిని 108 వాహనంలో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

# నీళ్ళు లేక ఎండిన పంటల రైతులను ఆదుకోవాలి: నామ

**ఎండిన మొక్కజొన్న పంట పొలాలను పరిశీలించిన నామ నాగేశ్వరరావు, తాతా మధు**

*కొణిజర్ల, ఏప్రిల్01,ప్రభాతవార్త:*

కొణిజర్ల మండలం తీగలబంజరలో ఎండిపోయిన మొక్కజొన్న పంట పొలాలను స్థానిక బిఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి







సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు తోడు జలాశయాల్లో సరిపడా నీళ్ళు లేక పలురకాల పంటలు సాగు చేసిన రైతులకు సాగునీరు అందక మరో పక్క బోరుల్లో నీళ్ళు రాకపోవడంతో వేసిన పంటలు ఎండిపోయి పెద్ద ఎత్తున పంటల నష్టం జరిగిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని నామ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, జెడ్పిటిసి కవిత, స్థానిక మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పోట్ల శ్రీనుకు పరామర్శ**

ఈ సందర్భంగా అనారోగ్యంతో ఇంటి వదనద విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోట్ల శ్రీనివాసరావును ఎంపి నామా బృందం వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. ఆయనతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## మధిరలో దొంగల బీభత్సం

*మధిరరూరల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:*

మధిరలో మరోసారి దొంగలు బీభత్సం సృష్టించారు. పట్టణంలోని చెరుకుమల్లి వారి వీధిలో నివాసముంటున్న రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి మంగళగిరి మధుసూదన్‌రావు ఇంట్లో



గుర్తుతెలియని దొంగలు పడి నగదు, బంగారం దోచుకెళ్లినట్లు బా ది. తా ళ ల ం తా లి పో ం ం. మధుసూదన్‌రావు కుటుంబంతోసహా గత పదిరోజుల క్రితం ఊరికి వెళ్లి తిరిగి సోమవారం ఇంటికి వచ్చి చూడగా దొంగలు ఇంట్లో బీరువా పగులగొట్టి దుస్తులు చెల్లాచెదురుగా పడవేయడంతోపాటు నగదు, బంగారం దోచుకెళ్లారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేరాలు-దారుణాలు



### అంకమ్మ జాతర ఘర్షణలో ఏడుగురి పై కేసు నమోదు

*నేలకొండపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*

చెరువుమాధారం గ్రామం నందు అంకమ్మ జాతరలో రెండు వర్గాల మద్య జరిగిన ఘర్షణకు సంభందించి 7గురి పైన కేసు నమోదు చేసినట్లు నేలకొండపల్లి ఎస్సై తోట నాగరాజు చెప్పారు. ఈ ఘర్షణకు ప్రధాన కారణమైన వారిలో ఏడుగురిని గుర్తించి కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ సంఘటన పై సమగ్రంగా విచారణ జరిపి మిగతా వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చిన అనంతరం బైండవర్ చేసినట్లు తెలిపారు.

### కొత్తగూడెం ఏరియాలో రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి



*సత్తుపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:*

కొత్తగూడెం సింగరేణి ఏరియా పరిధిలోని 2023-2024 ఆర్థిక సంవత్సరంలో సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ఆధ్వర్యంలో రికార్డు స్థాయిలో ఉత్పత్తి మరియు బొగ్గు రవాణా చేయడం జరిగింది. బొగ్గు లక్ష్యం 129 లక్షల టన్నులకు గాను 138 లక్షల టన్నుల సాధించి అదే స్థాయిలో బొగ్గు రవాణా కూడా 153 లక్షల టన్నులు రవాణా చేసి కొత్తగూడెం ఏరియాలో రికార్డు స్థాయిలో ఉత్పత్తి మరియు రవాణా చేయడంతో ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు ఎంవి. నర్సింహారావు ఆధ్వర్యంలో సోమవారం జనరల్ మేనేజర్ షాలెం రాజును ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని అదికమించడంలో అందరు అధికారులు, ఉద్యోగులు మరియు యూనియన్ ప్రతినిధుల సహాయ, సహకారాలతో ఎటువంటి ప్రమాదాలు లేకుండా రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి తీయడానికి సహకరించిన అందరికీ షాలెం రాజు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన 149.50 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించి కంపెనీ నిర్దేశించిన 720 లక్షల టన్నుల ఉత్పత్తికి కొత్తగూడెం ఏరియా ఉద్యోగులు కృషి చేయాలని జిఎం కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఇంజనీర్ దుర్గా ప్రసాద్, ఏజిఎం సివిల్ రామకృష్ణ, ఏరియా మైన్స్ ఫైనాన్స్ సుమలత, పివో జికె ఓసి రమేష్, జేవీఆర్ ఓసి పివో ప్రహల్లాద్ ఉద్యోగుల సంఘం కమిటీ సెక్రటరీ ఉపేంధర్, ట్రెజరర్ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ శేషశ్రీ, రమేష్‌బాబు, ఉపాధ్యక్షులు అజ్మీర శ్రీనివాస్, ఏజెంటు బూర రవీంధర్, కొత్తగూడెం ఏరియా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కిష్టారం ఓసీలో రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి

*సత్తుపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:*



కిష్టారం ఓపెన్ కాస్టు గనిలో ప్రొడక్షన్ డే సందర్భంగా శనివారం ని ం ్వ హి ం చి న ఉత్పత్తి,రవాణా 15,408 టన్నుల సాధించడం జరిగింది. ఈ ఉత్పత్తి ఈ గనిలో 2023 జనవరి 28వ తేదీన సాధించిన ఉత్పత్తి డే సందర్భంగా 12,942. టన్నుల లక్ష్యాన్ని ఈ ఏడాది మార్చి 30వ తేదీన దాన్ని అధికమించడం జరిగిందని దీనికి ఇంతటి ఉత్పత్తి సాధించడానికి సహకరించిన ఉద్యోగులందరికీ కిష్టారం ప్రాజెక్టు అధికారి, కొత్తగూడెం సింగరేణి ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు ఎంవి. నర్సింహారావు అభినందించారు. కిష్టారం ఓసీలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గత నెల 30న అత్యధికంగా ఒక్క రోజులోనే 15,408.11 టన్నుల బొగ్గు ఉత్పత్తి సా ధించి రవాణా చేసిన సంద ర్భంగా ఉద్యోగులందరినీ నర్సింహారావు అభినందించారు. ఉద్యోగులం దరికీ మిఠాయిలు పంచారు. 2024-25 సంవత్సరానికి కిష్టారం ఓసిని నిర్దేశించిన 24 లక్షల టన్నుల బొగ్గు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని ఈ సందర్భంగా ఉద్యోగులను పీవో నర్సింహారావు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ బుడగం రామకృష్ణ, ఇంజనీర్ వీరప్రసాద్, రక్షణ అధికారి గోపి కిషోర్, ఏఐటియుసినాయకులు భరణి, ఐఎన్‌టియుసి నాయకులు భాలాజీ, సంక్షేమాధికారి విజయ్ సంధీప్ మరియు కిష్టారం ఉద్యోగులు పాల్గొన్నారు.




# దుమ్ముగూడెంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

### -లక్ష్మీనగరంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన పొదెం వీరయ్య



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దుమ్ముగూడెం మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్‌కు భారీ మెజార్టీని తీసుకురావడానికి సైనికుల్లా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం లక్ష్మీనగరం గ్రామంలోని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... నూతనంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం సంతోషమని, మండలంలోని నాయకులందరూ సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని వినీల్, నాయకులు చింతిర్యాల రవికుమార్, తమ్మళ్ళ వెంకటేశ్వరరావు, బత్తుల శోభన్, పూజారి సూర్యచంద్రరావు, తోటమళ్ళ సుధాకర్, మద్ది వనజ, తెల్లం భీమరాజు, మడకం చంద్రశేఖర్‌రావు, వర్సా చిన్నారావు, కట్టం కృష్ణ, తెల్లం హరి, కనుబుద్దిదేవా, అప్పలరెడ్డి, వేమనరెడ్డి, పిలకా వెంకటరమణారెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బూత్ కమిటీలను, ఎన్ని శాఖల కార్యకర్తలను ఎన్నికలకు సంసిద్ధం చేయాలి

### -కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
బూత్ కమిటీలను అన్ని శాఖల కార్యకర్తలను ఎన్నికలకు సంసిద్ధం చేయాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు పొదెం వీరయ్య అన్నారు. సోమవారం భద్రాచలం పట్టణంలోని పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని కొత్తగూడెం నియోజకవర్గం ఎన్నికల ఓటర్ల జాబితా, విద్యావంతుల ఎమ్మెల్సీ ఎన్నికలకు తుది ఓటర్ల జాబితాను కొత్తగూడెం నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోతుకూరి ధర్మారావు, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.

## 7న అడ్మిషన్ చేసుకున్న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష

**భద్రాచలం, ప్రభాతవార్త :**



వరంగల్ జిల్లా అశోక్ నగర్‌లోని తెలంగాణ గిరిజన సంక్షేమ ట్రైబల్ వెల్ఫేర్ సైనిక్ స్కూల్‌లో 6వ తరగతి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో ప్రవేశానికి 18 మార్చి 2023 వరకు ధరఖాస్తు చేసుకున్న గిరిజన విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతిలో ప్రవేశ పరీక్ష ఈ నెల 7వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించబడుతుందని, అలాగే మొదటి సంవత్సరం ఇంటర్ ఎంపీసీలో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, అట్టి ప్రవేశ పరీక్ష ప్రతిభా కళాశాల (ఎస్‌వోఈ) ఖమ్మం నందు జరుగుతుందని తెలియజేశారు. ఇట్టి ప్రవేశ పరీక్షకు హాజరగు గిరిజన విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకుని పరీక్షలు రాయాలని, ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్ తుమికి వెంకటేశ్వరరాజు తెలిపారు.

## అగ్నిప్రమాద బాధితులకు నిత్యావసర సరుకులు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సీతానగరం గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో పూరిళ్ళు దగ్ధం అయ్యి సర్వం కోల్పోయిన కొవ్వుల నీలయ్య కుటుంబానికి దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిలకా వెంకటరమణారెడ్డి చేయూతను అందించారు. సోమవారం అగ్నిబాధిత కుటుంబాన్ని పరామర్శించి పర్ణశాల మాజీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి చేతులమీదుగా 40 కేజీల బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులను నిరుపేద వృద్ధ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విజయ్‌గాంధీని పరామర్శించిన ఆళ్లపల్లి, గుండాల కాంగ్రెస్ కమిటీ

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
గత 10 రోజుల నుంచి విపరీతమైన జ్వరంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్‌గాంధీని సోమవారం ఆళ్ళపల్లి, గుండాల కాంగ్రెస్ కమిటీ సభ్యులు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులు, యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ఆత్మీయంగా పలకరించారు. పరామర్శించిన వారిలో ఆళ్ళపల్లి, గుండాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాయం రామనర్సయ్య, కొడెం ముత్యమాచారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొంబోయిన ముత్తయ్య, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మృతి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలంలోని చిన్ననల్లబెల్లి గ్రామానికి చెందిన కాక వర్షిత (15) అనే విద్యార్థిని సోమవారం అనారోగ్యంతో మృతిచెందింది. మృతురాలు వర్షిత దుమ్ముగూడెం మండలంలోని మంగువాయిబాడువ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురి కావడంతో ఆశ్రమ పాఠశాల హెచ్.ఎం సమీప దుమ్ముగూడెం పీహెచ్‌సీకు తరలించి ప్రాథమిక చికిత్సలు నిర్వహించారు. అనంతరం కుటుంబసభ్యులకు సమాచారం తెలపడంతో తల్లిదండ్రులు ఆ విద్యార్థినిని భద్రాచలంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్సలు నిర్వహించారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సోమవారం మృతిచెందింది. దీంతో చిన్ననల్లబెల్లి గ్రామంలోను మంగువాయిబాడువ ఆశ్రమ పాఠశాలలో విషాధఛాయలు అలుముకున్నాయి. చేతికి అందివచ్చిన కూతురు చనిపోవడంతో తల్లిదండ్రులు రోధన పలువురు కలచివేసింది. ఇదిలా ఉండగా మృతురాలు వర్షిత తల్లిదండ్రులకు నలుగురు సంతానం. ముగ్గురు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నారు. అందులో మూడవ అమ్మాయి వర్షిత అనారోగ్యంతో సోమవారం మృతిచెందింది.

## నవోదయలో మెరిసిన బ్రిలియంట్ ఆణిముత్యాలు

### -విద్యార్థులను అభినందించిన బీఎన్ఆర్

**సారపాక, ప్రభాతవార్త :**



ఆదివారం వెలువడిన జాతీయ స్థాయి నవోదయ ఫలితాలలో బూర్గంపహాడ్ మండలం సారపాకలో బ్రిలియంట్ విద్యాసంస్థ విద్యార్థులు కే.హితేంద్ర, కే.నేత్ర, నిఖిల్‌లు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్ మాట్లాడుతూ .. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అద్భుతమైన వాతావరణంలో అన్ని పోటీ పరీక్షలకు గాను విద్యార్థి ఏకాగ్రతతో కూడిన శిక్షణ ఇస్తూ పోటీ ప్రపంచంలో ఎటువంటి పోటీనైనా ఎదుర్కొనే విధంగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుని చిన్న వయస్సు నుంచే సమాజంలో విద్యా ఆవశ్యకతను గుర్తించి పిల్లల భవిష్యత్తు సువర్ణ యుగం చేయడమే బ్రిలియంట్ ఆశయమని అన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు, విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని, ఆసక్తి కలవారు ఫోన్ నెంబర్ 8142652005ను సంప్రదించాలని సూచించారు.

## తాలిపేరు కాలువ పూడిక తీత పనులు చేపట్టాలి

**చర్ల, ప్రభాతవార్త :**
చర్ల, దుమ్ముగూడెం మండలాల రైతులకు ప్రధాన ఆయకట్టుగా సాగునీరు అందించే తాలిపేరు ఎడమ కాలువ పూడిక తీత పనులను చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్ డిమాండ్ చేశారు. తాలిపేరు ఎడమ కాలువ పూడిక తీత ఆగిపోవడం వలన వేలాది ఎకరాలకు సాగునీరు అందడం కష్టంగా మారిందని, ప్రాజెక్టులో నీరు ఉన్నప్పటికి కాలువ మరమ్మత్తులు పూడిక తీయకపోవడం ద్వారా నీరు వదలక పోవడం ద్వారా ఆయకట్టు రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని తక్షణమే ఇరిగేషన్ అధికారులు జోక్యం చేసుకుని రైతాంగానికి న్యాయం చేయాలని కోరారు. బీఆర్ఎస్ చర్ల మండల నాయకులు తెల్లం లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణ యాత్రను జయప్రదం చెయ్యండి

### -కేంద్ర ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలి
### -దళితుల అస్తిత్వాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు
### -జాతీయ మాల మహానాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి

**చర్ల ప్రభాతవార్త:**



న్యాయం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం మూల స్తంభాలుగా మన భారత రాజ్యాంగాన్ని బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రూపొందిస్తే నేడు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నించడం హేయమైన చర్య అని, ప్రభుత్వం తమ ఆలోచన విధానాన్ని మార్చుకోవాలని మహానాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు గణపతి, రాష్ట్ర నాయకులు తడికెల లాలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి దయాకర్ నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా రాజ్యాంగ రక్షణ యాత్ర నేటి నుంచి ఏప్రిల్ 8 వరకు జరగబోవు యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల పునాదులు ధ్వంసం అవుతాయని, అందుకోసమే జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో జరుగుతున్న రాజ్యాంగ రక్షణ యాత్ర రాష్ట్రవ్యాప్తం పర్యటనలో భాగంగా ఈనెల 4న జిల్లా కేంద్రం కొత్తగూడెం చేరుకుంటుందని, అట్టి యాత్రలో వేలాదిమంది మాల సోదరులు పాల్గొనాలని, తిరిగి రాజ్యాంగ రక్షణ యాత్ర ముగింపు సభ ఈనెల 8న తారీఖున హైదరాబాదులో వేలాదిగా మాల సోదరులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు గౌరవ అధ్యక్షులు మోతుకూరి ప్రభాకర్ రావు, మండల అధ్యక్షుడు రుంజా రాజా, కారంపూడి సాల్మన్, తోటమల్ల వరప్రసాద్, కొంగూరి సత్యనారాయణ, తోట మల్ల కృష్ణారావు, ఇప్పా ప్రభుదాస్, తోటమల్ల విజయరావు, నిట్ట ఆబ్బులు, రుంజా సుమన్, కర్రి సంతోష్, ఏనుటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**సారపాక, ప్రభాతవార్త :**
బూర్గంపహాడ్ మండలం సారపాకలో రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి .. మండల పరిధిలోని పోలవరం గ్రామానికి చెందిన శంకర్ (45) వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్రవాహనంపై భద్రాచలం వెళ్ళారు. తిరుగు ప్రయాణంలో సారపాక ఐటీసీ గేటు వద్ద ఈయన ద్విచక్రవాహనాన్ని లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన శంకర్‌ను భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన ప్రదేశానికి చేరుకుని వివరాలు సేకరించారు. శంకర్ మృతితో స్థానికంగా విషాధఛాయలు అలుముకున్నాయి.

## ధాన్యం కేంద్రాలను రైతులు ఉపయోగించుకోండి



**సత్తుపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**

రబి సీజన్‌లో రైతులు పండించిన ధాన్యం మధ్య దళారుల భారిన పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి గిట్టుబాటు ధర

కల్పించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి ఆదేశాల మేరకు సత్తుపల్లి మండలంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పిఏసిఎస్)ల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అధికారులు ప్రారంభించారు. సత్తుపల్లి మండలంలోని సత్తుపల్లి, గంగారం, తుంబూరు, కాకర్లపల్లి, కిష్టారం, రేజర్ల సొసైటీల కేంద్రాల పరిధిలో ఈ రోజు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు ప్రారంభించారు. ముందుగా మండలంలోని గంగారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో జిల్లా సివిల్ సప్లయ్ అధికారి చందన్ కుమాన్, కేంద్ర జిల్లా సహకార అధికారి వి. మురళీధర్‌రావు, జిల్లా సివిల్ సప్లయ్ మేనేజర్ జి. శ్రీలత గార్ల చేతుల మీదుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ -1 ధాన్యం క్వింటాకు రూ. 2203 ల చొప్పున, రెండవ రకం క్వింటా రూ. 21,83చొప్పున రైతుల వద్ద నుండి ఈ రేట్లు చెల్లించి తీసుకోవడం జరుగుతుందని ఈ కేంద్రాలను రైతులు ఉపయోగించుకోవాలని అధికారులు చందన్ కుమార్, మురళీధర్‌రావు, శ్రీలతలు రైతులను కోరారు. అదే విధంగా మండలంలో 6 సొసైటీల పరిధిలో 14 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా సొసైటీ ఇంచార్జిలు ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. కేంద్ర ఎన్నికల కమిషన్ రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్డ్ ప్రకటించడం మూలంగా ప్రజా ప్రతినిదులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి అనుమతిలేని కారణంగా ప్రభుత్వ అధికారులచే ఈ కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించడం జరిగింది. మండలంలో ఒకే రోజున 14 కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాల్లో సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ సిహెచ్. సత్యనారాయణ, సహకార అసిస్టెంట్ రిజిస్టర్ అసీఫ్ అన్వర్, వ్యవసాయ విస్తరణ అధికారి ఆశాజ్యోతి, ఆయా సొసైటీ కార్యదర్శులు గంగారం వీరస్వామి, తుంబూరు వెంకట రత్నం, సత్తుపల్లి సతీష్, కాకర్లపల్లి వెంకటేశ్వరరావు, కిష్టారం వినయ్, రేజర్ల జగన్మోహన్‌రెడ్డిలతో పాటు ఏఈవోలు, పిపిసి ఇంచార్జిలు ఎ. వెంకటేశ్వరరావు, జి. వెంకటరామిరెడ్డి, సంఘం సిబ్బంది, రైతులు ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో ఉన్నారు.

## బాల్య వివాహాలు చేస్తే చర్యలు తప్పవు



**చింతకాని, ఏప్రిల్ 01, ప్రభాతవార్త**

బాల్య వివాహాలు చేస్తే చర్యలు తప్పవని అంగన్‌వాడీ టీచర్ కుంభ అరుణ హెచ్చరించారు. మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామంలో బాల్య వివాహాలు నిర్మూలించేందుకు గ్రామంలో ప్రధాన కూడలిలో సోమవారం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన తర్వాతనే వివాహం చేసుకోవాలని 18 సంవత్సరాల లోపు పిల్లలకు పెళ్లిల్లు చేస్తే వాటిని అడ్డుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఎవరైనా గ్రామంలో బాల్య వివాహాలు చేసినట్లయితే తక్షణమే ఐసిడిఎస్ అధికారులకు సమాచారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపురం ఉన్నత పాఠశాలకు ఫర్నీచర్ వితరణ




**చింతకాని, ఏప్రిల్ 01, ప్రభాతవార్త**

మండలంలోని రామకృష్ణపురం ఉన్నత పాఠశాలకు హైదరాబాద్‌లోని నోష్ ల్యాబ్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రూ.1,84,000 విలువ చేసే కుర్చీలు, బల్లలు, గ్రీన్ బోర్డున్న తదితర కార్యాల ఫర్నీచర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవిదేవికి సోమవారం అందజేశారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించినందుకు ల్యాబ్స్ ప్రతినిధులను గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా ల్యాబ్స్ ప్రతినిధులు మాట్లాడుతూ మారుమూల పల్లెల్లో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పించడమే ప్రధాన ఉద్దేశంతో తాము చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ చౌడం కృష్ణవేణి, పాఠశాల హెచ్‌ఎం బీరవల్లి, మాధవి దేవి, ఉపాధ్యాయులు సింహాద్రి, తిప్పారెడ్డి, ఉపేందర్ రెడ్డి, కొమ్మినేని కృష్ణ, అలవాల వీరభద్రం, తోట కర్ణగోపాల్, అలవాల నాగేంద్రర్ తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## కోటయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**మధిరరూరల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**



మధిరకు చెందిన ఎలక్ట్రీషియన్ కరెంట్ కోటయ్య అలియాస్ రెంటపల్లి కోటయ్య అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. కోటయ్య మృతదేహాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి, సంతాపం తెలిపారు. కోటయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటుగా పేర్కొన్నారు. మునిసిపల్ కౌన్సిలర్ కోనా ధనికుమార్, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హన్మంతరావు, నాయకులు దారా బాలరాజు, పాటిబండ్ల సత్యంబాబు, నిడమానూరి వంశీకృష్ణ, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, షేక్.జహంగీర్, బొల్లెద్దు రాజేందర్, ఆదిమూలం శ్రీనివాసరావు, రామారావు, సిద్దంశెట్టి సందీప్ పాల్గొన్నారు.

## నవోదయలో సీటు సాధించిన శ్రీనిధి స్కూల్ విద్యార్థి

**మధిరరూరల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఆత్కూరులోని శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థి ఆదివారం సీబీఎస్ఈ బోర్డు ప్రకటించిన నవోదయ ఐదోతరగతి ఎంట్రన్స్ ఫలితాల్లో సీటు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బట్టా అంజన్‌బాబు తెలిపారు. తమ పాఠశాలకు చెందిన సోహెల్ తన్వీర్ అనే విద్యార్థి అత్యుత్తమ మార్కులతో పాలేరు నవోదయ పాఠశాలలో సీటు సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా సోహెల్ తన్వీర్‌ను అంజన్‌బాబుపాటు డైరెక్టర్ చందు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అభినందించారు.

## కార్మికులకు వేతనాలు పెంచాలి

**మధిరరూరల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**



నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి కానీ మునిసిపల్ కార్మికుల వేతనాలు మాత్రం అంతంతమాత్రంగానే ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం మునిసిపల్ కార్మికులకు వేతనాలు పెంచి పనికి భద్రత కల్పించాలని సీపీఐ జిల్లాకార్యవర్గ సభ్యుడు రవిబాబు, తెలంగాణ రాష్ట్ర మునిసిపల్ స్టాఫ్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం మధిర మార్కెట్‌యార్డులో ఏర్పాటుచేసిన మునిసిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. మునిసిపల్ రంగంలో ప్రాణాలకు తెగించి ప్రభుత్వ



సూచనలు పాటిస్తూ ప్రజల ప్రాణాలే లక్ష్యంగా శక్తివంచన లేకుండా ఎండనకా, వాననకా దుమ్ము, ధూళి వ్యర్థ పదార్థాలను తొలగిస్తూ అనారోగ్యాల పాలవుతున్న పారిశుధ్య కార్మికులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మునిసిపల్ కార్మికులకు ఈఎస్ఐ, గుర్తింపుకార్డులు అందించి, రక్షణ పరికరాలు, యూనిఫాం, కార్మికులకు సేఫ్టీ కోసం యాప్రాన్లు విధిగా అందించేలా తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ మునిసిపల్ కార్మికసంఘం నాయకులు చటారి నాగేంద్రం, పుల్లూరి నరేష్, గద్దల శ్రీకాంత్, చటారి కుమార్, ఎంద్రవల్లి చిన్నా, చిలివేరు సురేష్, గడ్డం మార్తమ్మ, రుద్రారపు నాగమ్మ, గద్దల కుమారి, ఆర్.మారతమ్మ, జి.లక్ష్మీ, కనకపూడి అను పాల్గొన్నారు.

# వేతనాలు ఇప్పించండి మహాప్రభో.. !-భారంగా బతుకుబండి

**జీతాల కోసం ఐదు నెలలుగా పడిగాపులు**

**ఆర్థిక ఇబ్బందుల్లో పంచాయతీ కార్మికులు**

**బోనకల్, ఏప్రిల్ 01, ప్రభాతవార్త**

రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలు వారివి. గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ల నియామకాలు జరిగిన క్రమంలో భవిష్యత్‌పై గంపెడాశలతో ఆ విధుల్లో చేరారు. శ్రమ ఎక్కువైనా జీతం తక్కువైనా భద్రత ఉంటుందన్న భావంతో ముందుకు సాగుతున్నారు. కాని గత మూడు నెలలుగా మల్టీ పర్పస్ వర్కర్లకు జీతాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. మేజర్ పంచాయతీల్లో మాత్రం గత ఐదు నెలలుగా అందక అవస్థలు పడుతున్నారు. గ్రామ పంచాయతీలో పని చేస్తున్న వర్కర్లకు ఎఫ్ఎఫ్ఎస్, ఎస్ఎఫ్ఎస్ ద్వారా వచ్చే నిధుల నుంచి జీతాలను చెల్లించేవారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు నుంచి పంచాయతీలకు నిధులు విడుదల ఆగిపోవడంతో వీరికి జీతాలు చెల్లించడంతో సమస్య నెలకొంది. ఇళ్లు, నీటి పన్నులు పూర్తిస్థాయిలో వసూలు కాకపోవడంతో పంచాయతీలకు ప్రస్తుతం ఎటువంటి ఆదాయం రావడం లేదని సమాచారం. దీంతో స్థానిక వనరుల ద్వారా కూడా వీరికి వేతనాలు ఇచ్చే



పరిస్థితి కనిపించడం లేదు. జిల్లా వ్యాప్తంగా 580 పంచాయతీలు ఉండగా దాదాపు 12 వేల మంది మల్టీ పర్పస్ వర్కర్లు పని చేస్తున్నారు. వీరు ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామాల్లో అన్ని రకాల పారిశుధ్య పనులు నిర్వహించాల్సి ఉంటుంది. డ్రైనేజీల్లో పేరుకున్న చెత్తను తొలగించే పనుల నుంచి ఇంటింటికి మంచినీటి సరఫరా వరకు అందరికీ అందుబాటులో ఉంటూ సేవలు చేస్తున్నారు. వీరికి నెలకు రూ.9500 వేతనం ఇస్తుండగా అది కూడా సకాలంలో ఇవ్వనందున వారి కుటుంబాల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అప్పులు పుట్టక చేసే విధులు మానుకోలేక కనీస అవసరాలు తీర్చుకోలేని దుస్థితిలో వారు కొట్టుమిట్టాడుతున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు అధికారులకు పలుమార్లు వేతనాల విడుదల చేయాలని విన్నపాలు ఇచ్చినా తమ గోడు వినిపించుకునే వారే లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఐదు నెలలుగా జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నామని, మరీదు పుల్లయ్య, మల్టీ పర్సస్ వర్కర్ల మండలాధ్యక్షుడు పేర్కొన్నారు. మండలంలో 22 గ్రామ పంచాయతీలో 86 మంది వర్కర్లు పని చేస్తున్నారు. బోనకల్, రావినూతల, ముష్టికుంట్ల మేజర్ పంచాయతీల్లో వర్కర్లకు జీతాలు అందకపోవడంతో కుటుంబాల పోషణ భారంగా మారింది. మిగిలిన పంచాయతీలో కూడా మూడు నెలలుగా వేతనాలు రావడం లేదు. ప్రభుత్వం స్పందించి తమకు జీతాలను విడుదల చేయాలి. జీతాలు అందక, అప్పులు పుట్టక అవస్థలు పడుతున్నామని అంతోటి రమేష్, మల్టీ పర్పస్ వర్కర్ల మండల ఉపాధ్యక్షుడు పేర్కొన్నారు. జీతాలందక, అప్పులు పుట్టక అవస్థలు పడుతున్నాం, ఉదయం నుంచి సాయంత్రం వరకు పని చేసి ఇంటికి వస్తే ఆర్థిక ఇబ్బందుల కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పరిస్థితి చూస్తే అప్పు ఇచ్చే వారు లేక అవసరాలు తీరే మార్గం లేక బతుకు బండి భారంగా మారింది.

# మొరాయిస్తున్న పల్లె వెలుగు బస్సులు

**- పక్కన పెట్టిన పల్లె వెలుగు బస్సు**

**- గంటల కొద్ది అవస్థలు పడ్డ విద్యార్థులు**





*చంద్రుగొండ, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:* కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలందరికీ ఉచిత బస్సు సర్వీస్ అంటూ ఇచ్చిన హామీలో మహాలక్ష్మీ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ అధికారుల చేత మూలనబడ్డ బస్సులను మరమ్మతులు చేయించి వివిధ డిపోల నుంచి పల్లె వెలుగు ద్వారా రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఉచితంగా కావడంతో మహిళలతో పాటు వివిధ కాలేజీల్లో చదువుకునే విద్యార్థులు పల్లె వెలుగు బస్సు కోసం ఎదురుచూస్తూ అందులోనే ప్రయాణిస్తున్నారు. అందులోనే భాగంగానే సత్తుపల్లి డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు సత్తుపల్లి నుంచి బయా వీఎం బంజర్, చంద్రుగొండ మీదుగా కొత్తగూడెం వరకు పల్లె వెలుగు సర్వీసులు తిరుగుతున్నాయి. సోమవారం సత్తుపల్లి నుంచి కొత్తగూడెం వస్తున్న పల్లె వెలుగు బస్సు రాగానే గేర్ బాక్సులో సమస్య తలెత్తడంతో మొరాయించింది. అందులో ప్రయాణిస్తున్న కొత్తగూడెంలో వివిధ కాలేజీలలో చదువుకుంటున్న విద్యార్థులు అందరూ ఎండలో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అటుగా వెళ్లిన ప్రభాతవార్త విద్యార్థులను పలకరించగా పల్లె వెలుగు బస్సులు ఏదో ఒక సమస్యతో అక్కడ ఆగుతున్నాయంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పరీక్షలు ముగియడంతో అందరం ఊపిరి పీల్చుకున్నామన్నారు. అదే పరీక్షలు ఉంటే రాయకుండా నష్టపోయే వాల్లమంటూ తెలిపారు. డ్రైవర్ డిపోకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో వేరొక బస్సు వస్తుంది. దానిలో పంపిస్తామని మనీ తెలిపాఆరంటూ అన్నారు. లగేజీలతో రోడ్ల వెంట గంటల కొద్ది అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ ద్వారా మరమ్మతులకు గురయ్యే బస్సులను తొలగించి కొత్త బస్సులు ఏర్పాటు చేసి విద్యార్థులను బస్సు సౌకర్యం కలినపంచాలని కోరారు.

## కాంట్రాక్టు కార్మికులకు వెంటనే ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలి



*కొత్తగూడెం, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:* సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ వెంటనే ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈఎస్ఐ రీజినల్ డైరెక్టర్ రేణుకాప్రసాద్, సింగరేణి జీఎం పర్సనల్ హన్మంతరావులను కలిసి వినతి పత్రాలు అందించారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ కల్పించేందుకు 2022లోనే సింగరేణి యాజమాన్యం అంగీకరించిందని, ఈ మేరకు సెంట్రల్ లేబర్ అధికారుల వద్ద ఒప్పందం కూడా చేసిందని, కానీ నేటికీ ఈఎస్ఐ అమలుకు నోచుకోలేదని అన్నారు. సీఐటీయూ చొరవతో ఈఎస్ఐ బోర్డు సైతం సింగరేణి కాంటాక్ట్రు కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించేందుకు అంగీకారం తెలిపిందని, ఈ మేరకు ఈఎస్ఐ నుంచి ఇద్దరు అధికారులు 2024 జనవరి 11, 12 తేదీల్లో హెడ్డాఫీసేను సందర్శించి సమాచారాన్ని సేకరించారని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా ఈ అవకాశాన్ని కల్పించి ఆదుకోవాలని కోరారు.

### పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని సీఐటీయూ డిమాండ్



*కొత్తగూడెం, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:* జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న ధోబి, కాంట్రాక్టు కార్మికులకు పెండింగ్‌లో ఉన్న పది నెలల వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డి.వీరన్న డిమాండ్ చేశారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో గత సంవత్సర కాలం నుంచి పనిచేస్తునర్న ధోబి కాంట్రాక్టు కార్మికులకు పది నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని, దీనివల్ల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో వారు అడ్డామీద కూలీలు లాగా మారి పని చేస్తున్నారని, ఎస్ఎం అసోసియేట్ కాంట్రాక్టర్లు పనిచేస్తునర్నారని, కార్మికులను బెదిరిస్తూ మిమ్మల్ని పనిలో నుంచి తీసేస్తామని జీతాల్ని అడగవద్దని చెప్పడం సరికాదని, ఉన్నతాధికారులు స్పందించి కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్యా రమేష్, సురేందర్, నిర్మల, భాగ్యశ్రీ, కుమార్, స్వామి, కృష్ణ పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

*రుద్రంపూర్, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:*





వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం లక్ష్మీపురంతండాలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... మృతుడు కృష్ణ లక్ష్మీపురం తండాలోనివాసం ఉంటున్నాడు. ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. అయితే తరచుగా ఫిట్స్ రావడం, అనారోగ్య కారణాలతో జీవితం మీద విరక్తి చెంది ఉరి వేసుకున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు.

## ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినందుకు ఏరియా జీఎంకు సన్మానం

*రుద్రంపూర్, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:* సింగరేణి సంస్థకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్య సాధనలో కొత్తగూడెం ఏరియా తనవంతు పాత్ర పోషించి అనుకున్న సమయం కంటే ముందుగానే లక్ష్యాన్ని సాధించిన సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు ఏరియా జీఎం శాలెంరాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్మికులు, అధికారులు సమైక్యంగా నిబద్ధతతో పనిచేసి సాధించిన విజయమని, భవిష్యత్తులో కూడా అలాగే పనిచేసి లక్ష్యసాధనకు కృషి చేయాలని కోరారు. కార్మికులకు బహుమతులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, మల్లి కార్జున్‌రావు, రాము లు, గట్టయ్య, నాగేశ్వరరావు, శ్రీనివాస్, హుమా యున్, శేషగిరిరావు, గుమ్మడి వీరయ్య, సత్యనారాయణ, సౌజన్యలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విజ్ఞాన ఫలితంగానే ఆర్‌బీఐ ఏర్పాటు

*కొత్తగూడెం, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:*



అంబేద్కర్ విజ్ఞాన ఫలితంగానే ఆర్‌బీఐ ఏర్పాటు జరిగిందని బహుజనుల సంఘం ఐక్యవేదిక సెక్రటరీ సిద్దెల రవి అన్నారు. రిజర్వు బ్యాంకాఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ మహనీయుడిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మోదుగు జోగారావు, దాసరి సంజీవరావు, ఆనందరావు, ఎండీ అఫ్జల్, అశోక్‌కుమార్, రవి, వివేక్ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## కాంగ్రెస్ పార్టీ నిరసన




*చుంచుపల్లి, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:* మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంతోటి పాల్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏదైతే కేంద్ర ఆర్థిక శాఖ ద్వారా అఖిలభారత కాంగ్రెస్ కమిటీ యొక్క బ్యాంకు ఖాతాలను నిలిపివేసిన తీరును ఖండించారు. అలాగే వెంటనే ఆ ఖాతాలను రిలీజ్ చేయాలని కోరారు. ఎన్నిల సమయాన ఓటమి బయంతోనే నిలిపివేశారని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, ఐఎన్‌టీయూసీ నాయకులు జలీల్ రాంమూర్తి, కుమార్, మైనార్టీ సెల్ నాయకులు అక్బర్, ఫైజుద్దీన్, ఖాదర్, ఎస్టీ సెల్ నాయకులు అరుణ్ నాయక్, యూత్ నాయకులు ఆంతోటి రాజు, ఆంతోటి కనీష్, కవనీత, గడ్డం నితిన్, సందీప్, దిలీప్, సిరి, సాత్వికలు పాల్గొన్నారు.

## ఓటుహక్కు వినియోగంపై కళాజాత ప్రదర్శన



*జూలూరుపాడు, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:* రాబోయే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలని ఓటుహక్కు వినియోగంపై పాటల ద్వారా తెలంగాణ సాంస్కృతిక సారధి కళ్యాకారులు సోమవారం కళాజాత నిర్వహించారు. మండల కేంద్రంలో కలెక్టర్ ఆదేశాల మేరకు అవగాహన కల్పించారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా విధిగా ప్రతీ ఒక్కరూ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సారధి కళాకారుల టీం లీడర్ బాలు కాంపెల్లి, నందు, నరేంద్ర, కుమారి, నీలా కౌసర్, మూసా పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే

*జూలూరుపాడు, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:*



మండల పరిధి లోని అన్నారు పాడు గ్రామంలో సోమవారం జరిగిన బానోత్ రవి కుమార్తె వివాహ వేడుకల్లో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్‌రావు, మాలోత్ మంగీలాల్, ధరావత్ రాంబాబు, హనుమ, లకావత్ లచ్చు నాయక్, వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, అరిగెల నరసింహారావు, మాడుగుల నాగరాజు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో నిందితులకి జైలు శిక్ష

*ఖమ్మంలీగల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:-*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నిందితులు ఏ1 బొబ్బిలిసాయి, ఏ2 టి.వెంకట సత్యనారాయణ,ఏ3 గుంజి వెంకటరావు, ఏ5 గంధసిరి నాగరాజులకు గంజాయి కేసులో 20సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయలను జరిమానా విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.ఉమాదేవి తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ది.29.09.2021న ఖమ్మం రూరల్ పోలీసులు కోదాడ క్రాస్‌రోడ్‌లో తనిఖీ చేస్తుండగా రెండు వాహనాలను తనిఖీ చేయగా వారి దగ్గర 170కేజిల 190 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాదీనం చేసుకొని, కేసు నమోదు చేసి ఖమ్మం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా అట్టి కేసును విచారించిన న్యాయమూర్తి నిందితులపై నేరం రుజువుకావడంతో పై విధంగా తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొత్త వెంకటేశ్వర్లులు వాదించగా కోర్టు కానిస్టేబులల్ కె.తిరుమలారావు, లైజన్ ఆఫీసర్ భద్రునాయక్, శ్రీనివాసరావు హోంగార్డు యండి ఆయ్యూబ్‌లు సహకరించారు.

## శిక్షణ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్



*కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:*

పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఈవీఎం, వీవీప్యాట్ల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సోమవారం కొత్తగూడెం సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల, లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీరామచంద్ర డిగ్రీ కాలేజీలో శిక్షణా తరగతులను ఆమె పరిశీలించారు. పోలింగ్ విధులు



నిర్వహించే సిబ్బందికి ఫారం 12, ఫారం12ఏలను శిక్షణా కార్యక్రమాలు నిర్వహించే కేంద్రాలలో అందజేస్తున్నట్లు చెప్పారు. విధులు నిర్వహించే సిబ్బంది అదే నియోజకవర్గంలో విధులు కేటాయించినట్లైతే వారు ఈడీని తీసుకోవడం ద్వారా ఎన్నికలు విధులు ధృవీకరణ పత్రం ద్వారా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఫారం 12ఏలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈవీఎంలకు వీవీ ప్యాట్లు అనుసంధానం చేయడంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. విధులు కేటాయించబడిన సిబ్బంది అందరూ విధులకు హాజరవడం ద్వారా అన్ని వివరాలను సంబంధిత



రిటర్నింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొత్తగూడెంకు 277 మంది, అశ్వారావుపేటకు 282 మంది, ఇల్లెందుకు 240 మంది, పినపాకకు 270 మంది, భద్రాచలంకు 210 మంది మొత్తం 1279 మందికి గాను 90 మంది గైర్హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ఏఆర్‌వోలు మధు, కాశయ్య, భూమి, కొలతలు శాఖ ఏడీ కుసుమకుమారి, ఇరిగేషన్ ఈఈ అర్జున్‌రావు, ఇల్లెందు తహసీల్దార్ రవికుమార్, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, సుజాతనగర్ తహసీల్దార్ శిరీష పాల్గొన్నారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



*కొత్తగూడెం, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలోని రామాటాకీస్ వద్ద ఉన్న మసీద్‌లో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందును ఇచ్చి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వారితో కలిసి నమాజ్‌లో పాల్గొని ఇఫ్తార్ విందును ఇచ్చారు.

## నవోదయ పాఠశాలలో ప్రవేశానికి సాయి ఎక్సలెంట్ విద్యార్థులు ఎంపిక



*జూలూరుపాడు, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:*

ఇటీవల నవోదయ పాఠశాల ప్రవేశానికి జరిగిన పరీక్షల్లో స్థానిక సాయి ఎక్సలెంట్ పాఠశాలకు చెందిన ఇరువురు విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. ఆరవ తరగతి ప్రవేశానికి జరిగిన పరీక్షల్లో ఉత్తీర్ణులైన సాయి ఎక్సలెంట్ పాఠశాలకు చెందిన తాటికొండ నాగభేషు, హలావత్ నందితలను తహసీల్దార్ స్వాతిబిందు అభినందించారు. కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్, డైరెక్టర్ ఆరబోయిన హుస్సేన్, మల్లారావు, ఉపాధ్యాయులు కృష్ణయ్య, మోహన్, మణిదీప్‌లు అభినందించారు.

## ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు

*పాల్వంచ, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:*




పాల్వంచ పట్టణ పరిధిలోని ముస్లీం సోదరులకు పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. సోమవారం కాంట్రాక్టర్స్ కాలనీలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సుమారు 50 మంది ముస్లీం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లీంలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని, రంజాన్ విశిష్టతను గురినతంచాల్సిన అవసరం ప్రతీ ఒక్కరికీ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లీం సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షుడిగా నూతక్కి

*ఎర్రుపాలెం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:*



బీజేపీ ఎర్రుపాలెం మండల అధ్యక్షుడిగా నూతక్కి నర్సింహారావును నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం మండల అధ్యక్షుడిగా పనిచేస్తున్న మొక్కపాటి శ్రీనివాసరావు వ్యక్తిగత కారణాలతో అధ్యక్షుడి పదవీకి రాజీనామా చేయగా ఆమోదించిన జిల్లా అధ్యక్షుడు నూతక్కి నర్సింహారావుకు మండల అధ్యక్షుడి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా నర్సింహారావు మాట్లాడుతూ పార్టీ విధానాలకు తాను లోబడి పనిచేస్తానని, పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని తెలిపారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## తునికాకు సీజన్‌లో ఆకుసేకరణ పనులు చేపట్టాలి



*ములకలపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*

2024కు సంబంధించి తునికాకు సీజన్‌లో ఆకుసేకరణ పనులు సకాలంలో చేపట్టి ఏజెన్సీ ప్రజలు, ఆదివాసీలకు ఉపాధి కల్పించాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కమిటీ ఆధ్వర్యంలో తునికాకు సీజన్‌లో వేలంకాని యూనిట్లను వెంటనే ప్రభుత్వం చేపట్టి సేకరణకు చర్యలు తీసుకోవాలని, 50 ఆకుల కట్టకు రూ.5 ధర నిర్ణయించాలని, బీడీ పరిశ్రమలను ఏర్పాటుచేయాలని, బోనస్ బకాయిలు కార్మికులకు వెంటనే చెల్లించాలని, ఆకుసేకరణలో మరణించిన కార్మికులకు నష్టపరిహారం రూ.10లక్షలు చెల్లించాలని, కల్లంలో జరిగే ఇతర పనులకు గతం కంటే అదనంగా 25శాతం పెంచాలని, కల్లేదారు కమీషన్ పెంచాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో అధికారులకు సమర్పించామన్నారు. తునికాకు పెట్టుబడి ఖర్చులేని సహజమైన సంపద అని, దీనిని సేకరించడానికి కార్మికులు పడే కష్టం ఎంతో ఉందని, ఒక్కోసారి ప్రాణాలు కోల్పోతున్నారని, తునికాకు సేకరణకు ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వం కృషిచేస్తే లక్షల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. వేలంపాటలు ప్రభుత్వం సకాలంలో నిర్వహించి నడిపించడంలో మాత్రం విఫలమవుతుందని, వేలంకాని వాటిని నడిపించి ఆదివాసీలకు ఉపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ, మండల కమిటీ సభ్యులు యర్రగొర్ల రామారావు, నకిరికంటి నాగేశ్వరరావు, ఒరుగంటి శ్రీను పాల్గొన్నారు.

## సిరివెన్నెల ఎంపోరియంను ప్రారంభించిన కొత్వాల



*పాల్వంచ అర్బన్, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:*

పాత పాల్వంచలోని టీఎస్ జెన్కో కాలనీ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన సిరివెన్నెల ఎంపోరియంను డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. ఎంపోరియంలో మహిళలకు సంబంధించిన బోటిక్ సామాన్లు లభ్యమవుతాయని, పాల్వంచకు చెందిన పీవీ సురేష్, అరుణల ఆధ్వర్యంలో ఈషాపును కొత్వాల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరి ధర్మారావు, ఎంఏ రజాక్, కాసుల వెంకట్, గిడ్ల పరంజ్యోతి, షాపు నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఇల్లెందులో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

*ఇల్లందు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:-*

ఇల్లెందులో మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం ఉదయం 10.30గంటలకు నిర్వహించనున్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది పోరిక బలరాం నాయక్ పాల్గొంటారు 5జిల్లాల కా ంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమెల్యేలు, జెడ్పీ చైర్మన్లు, పాల్గొని సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ తెలిపింది.




# పైరవీలు ఫుల్..
# విద్యాబోధన నిల్

**అమాయక ఉపాధ్యాయులే టార్గెట్**
**అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తున్న వైనం**
**డిఈవో కార్యాలయం వద్ద తిష్టవేసిన ఉపాధ్యాయ సంఘాల నేతలు**


ఖమ్మం ప్రభాతవార్త:

విద్యాబోధన చేసి పది మందికి మార్గదర్శకంగా ఉండాల్సిన కొందరు ఉపాధ్యాయ సంఘాల నేతలు అడ్డదారులే ఆసరాగా ఎంచుకొని రాజకీయ నేతలను తలదన్నే రీతిలో పైరవీలు సాగిస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాన్నే అడ్డాగా ఎంచుకొని ఉపాధ్యాయులకు అండగా నిలుస్తున్నా మంటూ పైకి ప్రచారం చేపడుతూ తెరచాటున పైరవీలు సాగిస్తున్నారు. బడికి వెళ్లాల్సిన ఈ నేతలు ఆక్షాయలకే వెళ్లడం లేదు. ప్రధానోపాధ్యాయులను, ఎండివోలను బెదిరింపులకు పాల్పడుతూ డిఈవో వద్దనే తన లాబింగ్‌ను కొనసాగిస్తున్నారు. అమాయక ఉపాధ్యాయులకు ఏ చిన్నపాటి సమస్య వచ్చిన అక్కడ గద్దల్లా వాలిపోతున్నారు. మీ సమస్యకు పరిష్కారం లభిస్తుందని నమ్మబలుకుతూ వారికి చేతిసమురు వదిలే విధంగా లాబింగ్ సాగిస్తున్నారు.

సెలవు కావాలన్నా, ఆకస్మాత్తుగా బడికి వెళ్లకుండా మరుసటి రోజు లేదా ఒక గంటో అరగంటో లేటు వచ్చినా పై అధికారులకు నచ్చచెబుతామంటూ వారిని మచ్చిగ చేసుకుంటున్నారు. జ్వరం వచ్చిన, ఇతర ఆనారోగ్య సమస్యలు ఏమొచ్చినా మెడికల్ సర్టిఫికేట్ మొదలుకొని అన్ని తామే చేస్తామని పై అధికారుల దృష్టికి వెళ్లకుండా తమ మేనేజ్ చేస్తామంటూ నమ్మబలుకుతున్నారు. ఖమ్మంజిల్లాలో కొందరు ఉపాధ్యాయ సంఘాల నేతలుగా చెలామణి అవుతూ నిత్యం డిఈవో కార్యాలయం చుట్టూ ప్రదిక్షణలు చేస్తున్నారు. తమ పని చేయకపోతే డిఈవో స్థాయి అధికారిణి సైతం బెదిరింపు దోరణికి దిగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మెడికల్ బిల్లుల కోసం, కొందరు నేతలు చేతులో దస్త్రాలు, మెడికల్ బిల్లులు చేతపట్టుకొని అధికారుల నుంచి సంతకాలు చేయించి బిల్లులు మంజూరు అయ్యాక తమ చేతి వాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**-రాజకీయ నేతలను తలదిన్నే రీతిలో పైరవీలు**

జిల్లాలో కొందరు ఉపాధ్యాయ సంఘాల నాయకులుగా చెలామణి అవుతున్న కొందరు వ్యక్తులు రాజకీయ నేతలను తలదిన్నే రీతిలో పైరవీలు సాగిస్తున్నారు. బడికి ఎగనామం పెడుతూ టిక్కుటాకుగా తయారై షూటుబూటు వేసుకొని ఉదయం సాయంత్రం అనే తేడా లేకుండా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి దర్జాగా వెళ్లి పైరవీలు సాగిస్తున్నారంటే అధికారులు ఏ స్థాయిలో దిగజారి ఉన్నారో అర్దం చేసుకోవచ్చు. వీరి చెప్పిన మాట వినకుంటే



అధికారులే బదిలీ బాట పట్టే పరిస్థితికి దారి తీస్తున్నా యంటే అక్కడ జరిగే లాబియింగ్ ఏస్థాయిలో ఉందో అర్దం చేసుకోవచ్చు. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ పక్షాన చేరిపోవడం రాజకీయ నేతలను ప్రసన్నం చేసుకోవడం, సభలు సమా వేశాలు ఎక్కడ జరిగితే అక్కడ ప్రత్యక్ష మవడం ప్రజా ప్రతినిధులు వద్ద పైరవీలు సాగిం చడం కోసం ముఖ పరిచయం మొదలుకొని వారి పక్షాన నిలుస్తు న్నట్లు బిల్డప్ ఇస్తూ పైరవీలకు తెరదీస్తున్నారు. రాజకీయ నేతల ఎన్నికల రణరంగంలో ప్రచారం హోరులో కొందరు ఉపాధ్యాయ నేతలు గత కొంత కాలంగా కీలకంగా పనిచేస్తూ వస్తున్నారు. డబ్బులు పంపిణీ చేసే కార్యానికి ఈ నేతలు శ్రీకారం చుడుతూ వస్తున్నారు. ర్యాలీలు, బహిరంగ సభలు ఏ కార్యక్రమం తలపెట్టినా కూడా ఉపాధ్యాయ సంఘాల నేతలు అక్కడ ప్రత్య క్షం కావాల్సిందే. బడికివెళ్లి విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన గురువులు ఆ బాధ్యతను విస్మరించి తమను ప్రశ్నించే వారే లేరని క్రింది స్థాయి నుంచి పై స్థాయి దాకా తమ తెలియని వారు ఎవరు ఉన్నారనే ధీమాతో ఉన్నారు.

**- పైరవీలనే నమ్ముకున్నా సంఘం నేతలు -**

డ్యూటీ చేస్తే నెల జీతం వస్తుంది. కాని ఉపాధ్యాయ సంఘం కొందరు నేతలు మాత్రం డ్యూటి చేయకపోగా నెలసరి మాత్రం జీతం పక్కాగా జేబులో వేసుకుంటున్నారు. ఉపాధ్యాయుల మద్య ఏ చిన్నపాటి గొడవలు వచ్చిన, మనస్పర్ధలు వచ్చిన వాటిని ఆసరాగా మలుచుకుంటున్నారు. అధికారుల నుంచి ఏ చిన్నపాటి అవసరం వచ్చిన కూడా ఉపాధ్యాయులను పక్కనబెట్టి ఈ నేతలే పైరవీలు సాగిస్తున్నారు. మావారేలే మా సంఘం ఉపాధ్యాయులే అంటూ నమ్మబలుకుతున్నారు. అయా సంఘాలకు టీచర్ల బలం ఎంతుందో బహిరంగ రహస్యమే. కాని ఉపాధ్యాయ సంఘం పేరుతో ఆమాయక ఉపాధ్యాయులను తమ వైపు తిప్పుకునే విధంగా లేదా నాలుగు పైసలు వసూలు చేసేందుకు సాగించే పైరవిలో భాగంగా మెడికల్ బిల్లులు అవసరం లేకపోయిన ఆయా బిల్లులను సృష్టించి పర్సంటేజిల రూపంలో వసూలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవడం విశేషం. కొందరు ఉపాధ్యాయులు బడికి దుమ్మా కొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం, వడ్డికి డబ్బులు తిప్పడం, గిరిగిరి ఇలా చెప్పుకుంటూ పోతే పైసా లేనిదే పని చేసేదే లేదు అనే రీతిలో మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లుతున్నాయి.

**- అప్‌అండ్‌డౌన్ పేరుతో బడికి ఎగనామం -**

కొందరు ఉపాధ్యాయులు జిల్లా కేంద్రంలో తిష్ట వేసి గ్రామాలకు అప్‌అండ్‌డౌన్ సాగిస్తున్నారు. దాదాపు 30 నుంచి 40 కిలోమీటర్ల వరకు కొందరు ఉపాధ్యాయులు అప్‌అండ్‌డౌన్ చేస్తున్నారు. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆర్టీసి బస్సులలో ప్రయాణం సాగిస్తూ అప్‌అండ్‌డౌన్ చేస్తున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి స్థానికంగా నివాసం ఉండకుండా 30 నుంచి 40కిలోమీటర్ల మేర రాకపోకలు సాగించే క్రమంలో సమయానికి బడికి వెళ్లడం లేదు. ఒక పిరియడ్ గడిచాక బడికి వెళ్లినా కూడా మరో పిరియడ్ మిగిలి ఉండగానే ఇంటి బాట పడుతున్నారు. రెండు పూటల నడిచే బడి వేళల్లో అరకొరగా బడికి వెళ్లుతుండగా, ఇక ఒంటిపూట బడుల సమయంలో బడికి వెళ్లకుండా ఎగనామం పెడుతున్నారు. కొందరు ప్రధానోపాధ్యా యులను మచ్చిక చేసుకోవడం మరికొందరు సహాచర ఉపాధ్యాయులను కలుపుకొని నువ్వొక రోజు నేనొక రోజు అన్నట్లుగా మేనేజ్ చేస్తూ ఇటు ప్రధానోపాధ్యాయున్ని అటు ఎంఈవోను తమ వైపు తిప్పుకొని బడికి ఎగనామం పెడుతు న్నారు. ఈ క్రమంలో ఏధైనా తేడా కొట్టినప్పుడు సెలవులపై లీవ్ లెటర్ ఇచ్చినట్లే ఇచ్చి మరుసటి రోజు డ్యూటిలో జాయిన్ అయి రెండు రోజులకు సరిపోను సంతకాలు పెడుతూ నెలసరి జీతం జేబులో వేసుకుంటున్నారు. అటువంటి వారికి కొందరు ఉపాధ్యాయ సంఘం నేతలు అండదండగా నిలుస్తూ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు. ఉపాధ్యాయుల మద్య పొరప చ్చాలు వచ్చిన లేదా తరగతి గదిలో విద్యార్థులతో ఏమాత్రం తేడా వచ్చిన లేదా చుట్టపు చూపులకు వేరే ఊరు వెళ్లాల్సి వచ్చిన ఈ సంఘం నేతల కనుసన్నల్లో పైరవీలు సాగిస్తున్నారే ఆరోపణలు వెల్లివెత్తుతున్నాయి.

**- జిల్లా కలెక్టర్ దృష్టి సారించాల్సిందే-**

నిత్యం డిఈవో కార్యాలయం చుట్టూ సాగిస్తున్న ఆ ఉపాధ్యాయ సంఘం నేతలు ఎవరో గుర్తించాలి. పైరవీలు సాగిస్తున్న వారేవరో పసిగట్టాలి. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ నాలుగు పైసలు కోసం ఉపద్యాయ వృత్తికే కలకం సృష్టించే విధంగా లాబియింగ్ చేస్తున్న ఆ నేతలను గుర్తించి అటువంటి వారికి తగిన రీతిలో గుణపాఠం చెప్పినప్పుడే ఈ వ్యవస్థ గాడిలో పడుతుంది. దశాబ్దాల తరబడి కొందరు ఉపాధ్యాయ సంఘం నేతలు అధికారులే బెదిరింపు దోరణికి దిగుతున్నారనే ఆపవాదు కూడా ఉంది. కార్యాలయంలో పనిచేసే సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించడం ఖద్దర్ కాలర్‌ను తలదన్నే రీతిలో నిత్యం లాబియింగ్ చేపట్టే వారిని గుర్తిం చాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. నేటి సమాజంలో విద్య ఉంటేనే అన్ని రంగాల్లో రాణించడానికి దోహదపడతాయి. అటువంటి వ్యవస్థలో కొందరు మాత్రమే ఉపాధ్యాయ సంఘాల నేతలుగా చెలామణి అవుతూ చెడు సంస్కృతికి బీజం పోస్తున్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే దృష్టి సారించి సామాన్య ఉపాధ్యా యులకు న్యాయం చేకూర్చే మార్గాన్ని చేపట్టి పైరవీకా రులను మెట్లు ఎక్క కుండా కఠినంగా వ్యవహారించాల్సిన అవ సరం ఎంతైనా ఉందని ఉపాధ్యాయులు వేడుకొ ంటున్నారు.



# మనోహరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.





# జర భద్రం!

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

**పిల్లల సంవత్సర చదువులు ముగుస్తున్నాయి. వేసవి సెలవులు వస్తున్నాయి. సరదా సంబరాలకు సమయం. ప్రధానంగా పిల్లలు ఈత సాహసం చేస్తుంటారు. ఇదో పెద్ద ఆనందంగా భావిస్తుంటారు. ఈ సమయంలోనే ప్రమాదాలు పొంచి ఉంటాయి. నీటి ప్రాంతాలు మృత్యుకుహరాలుగా మారుతుంటాయి. పిల్లల కదలికలపై తల్లిదండ్రుల గమనికలు పెరగాలి. వారిని కంటికి రెప్పలా కాపాడాలి. వేసవికాలంలో సంభవించే ఈత సరదాలు.. అనర్ధం అని చాటే ప్రభాతవార్త ప్రత్యేక కథనం ఇది...**

రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని ఏళ్లుగా ఈతకు వెళ్లి పిల్లలు, యువకులు మృత్యువాత పడిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అనేక సంఘటనల్లో అనేక మంది విద్యార్థులు, యువకులు మృతి చెందిన విషయం విధితమే... ఈ పరిస్థితులు ఉమ్మడి జిల్లాలో సైతం ఉంది. ఈత అంటే అందరికీ సరదా, వాగులో, చెరువుల్లో నిళ్లలను చూస్తే వాటిలో దిగి ఈత కొట్టాలనే కోరిక ఉంటుంది. అది పిల్లలు, పెద్దలైనా.. అయితే ఇక్కడ అసలు సమస్య మొదలౌతుంది. సరదాగా ఉంటుందని నీటి లోతు ప్రదేశంలో ఈతకు దిగడంతో ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితులు చూస్తున్నాం. విద్యార్థులకు పాఠశాల సెలవులు ఇచ్చిన నేపధ్యంలో యువకులు స్నేహితులతో టూర్కు వెళ్ళినప్పుడు చెరువులు, జలపాతాలు, వాగుల్లో స్నానాలు చేయడానికి ఇష్టపడతారు. ఈ సమయంలోనే ప్రమాదాలు పొంచి ఉంటుంది. ఈత రాకుండా జలాశయాల్లో దిగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. పలువురి ఈత సరదా కుటుంబాల్లో విషాదం నింపకూండ ఉండాలంటే జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

**ఈతకా..**
**జాగ్రత్త సుమా**
**మృత్యుకుహరాలుగా నీటి ప్రాంతాలు**
**ఈతకు వెళ్తే ప్రాణాలు హరీ**
**సెలవు రోజుల్లో దుష్పరిణామాలు**
**పిల్లల పట్ల జాగ్రత్తలు తప్పనిసరి**

**-జలాశయాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు**

ఈత వస్తే జలపాతాల వద్ద వాగులలో చెరువులు, కుంటలు, బావుల్లోకి దిగకూడదు. లోతు ఎంత ఉంది, ఎక్కడైన గుంతలు ఉన్నయో లేదో తెలుసుకొని దిగడం మంచిది. నీటిలో సాహసాలు పోటీలు పెట్టుకోవద్దు, బాగా ఈత వచ్చిన వారితో పోటీ పడవద్దు, ఈత వచ్చిన వారు లోతుకు వెళ్లారు అని ఈత రాని వారు లోతుకి వెళ్ళితే ప్రమాదమే..గుంపులుగా చెరువుల్లో దూకడం ప్రమాదం, బండలు, బురద ఉంటే దెబ్బలు తాకడంతో పాటు అందులో ఇరుక్కుపోయే ప్రమాదం ఉంది. వాగులో లోతైన జలపాతాలలో సుడిగుండాలు ఉంటాయి, అటువైపు వెళ్కపోవడమే మంచిది. ఈత వచ్చినా ఎక్కువ సేపు నీటిలో ఉండకూడదు.



శ్వాస పీల్చడం కష్టంగా ఉంటే వెంటనే బయటకు రావాలితల్లిదండ్రులకు తెలియకుండా పిల్లలు పిక్నిక్‌లకు నీళ్ల ఉన్న ప్రదేశాలకు వెళ్లకుండా చూసుకోవాలి

గ్రామాల సమీపంలో ఉన్న చెరువులు, ప్రాజెక్టులు, కాలువలు, బావులు, నీటిగుంతలు, కిన్నెరసాని వాగు, జలపాతాలు వద్దకు వెళ్లి విద్యార్థులు, యువకులు ఈత సరదా కోసం వెళ్లి సాహసాలు చేస్తుంటారు. కొంతమంది ఈత రాకపోవడంతో.. నీటిలోకి దిగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. నీటిలో ఆడుకోవడం అంటూ అందరూ సరదా పడుతుంటారు. చిన్నారులైతే చెప్పాలిసిన అవసరం లేదు. అయితే లోతు తెలియక నీటిలో మునిగి చాలా మంది మృత్యువాత పడుతుండటం ఆ కుటుంబాల్లో విషాదం నింపుతుంది. పిల్లలు ఒకరిని చూసి మరొకరు నీటిలో దిగుతారు. జలకాలాటలో మునిగి తేలుతూ ఆదమరిస్తే ప్రమాదాలకు గురై కన్నవారికి దు:ఖాన్ని మిగుల్చుతున్నారు. ఈతరాని పిల్లలు, పెద్దలు నీటి వనరుల వైపు వెళ్ళకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. పెద్దవాళ్ళు అయితే ఒకసారి వారి కుటుంబాలను గుర్తు తెచ్చుకోవాలి. పిల్లలను తల్లిదండ్రులు ప్రతి క్షణం కనిపెడుతుండాలి. అవసరమైతే ప్రస్తుతం సెలవుల సమయం కాబట్టి తల్లిదండ్రులే వారిని వారికి నచ్చిన ప్రదేశాలకు తీసుకు వెళ్తూ జాగ్రత్తలు పాటిస్తూ వారి ఆధ్వర్యంలో ఎంజాయ్ చేసేలా తల్లిదండ్రులు చూడాలి. ఇలా చేయకపోవడంతో ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం వాటిల్లే అవకాశం ఉంది.

# చిరుమల్ల ఆశ్రమ పాఠశాలను గాలికొదిలేశారు






**పాఠశాలకు ఉపాధ్యాయులు డుమ్మా**
**బడికి రారు... వచ్చినా పాఠాలు బోధించరు**
**వారు సెల్‌ఫోన్ బిజి మాస్టార్లు**
**అప్‌అండ్‌డౌన్‌తో కాలం వెళ్లదీస్తున్న వైనం**
**పట్టించుకోని అధికారులు**

కరకగూడెం, ప్రభాతవార్త:

నేటి ప్రముఖులు విద్యాబాస్యం చేసిన పాఠశాల అది. ఆదర్శ ప్రాయంగా వెలుగొందే ఆశ్రమ పాఠశాల అన్ని ఉన్నా ఆనాథగా మిగాల్సిన దుస్థితి ఏర్పడింది. కొందరు ఉపాధ్యాయులు ఆడిందే ఆట పాడిందేపాటగా వారి వ్యవహార శైలి ఈ ఆశ్రమ పాఠశాలకు శాపంగా మారింది. భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కరకగూడెం మండల పరిధి లోని చిరుమల్ల గిరిజన ఆశ్రమ పాఠశాలల్లోని కొందరు ఉపాధ్యాయులు పాఠశా లకు దుమ్మా కొడుతూ నెలసరి జీతాన్ని జేబు లో వేసుకుంటున్నారు. ఈ ఆశ్రమ పాఠశాల పూర్వపరాలను పరిశీలిస్తే.... ఎమ్మెల్యేలుగా, ఇతర ప్రజా ప్రతినిధులుగా వెలుగొందిన ప్రము ఖులు ఈ పాఠశాలల్లో ఆనాడు విద్యాభాసం చేశారు. మేము ఫలానా పాఠశాలలో చదువుకు న్నామని వారి మనోగతాన్ని చెప్పుకునే ఈ పాఠశాలను కొందరు ఉపాధ్యాయులు ఆ పేరును కనుమరుగు చేసే విధంగా వ్యవహా రించడం చర్చనీయాంశంగా మారింది. ఈ పాఠ శాల 1 నుంచి 5వ తరగతి వరకు బాలుర ఇంగ్లీషు మీడియం ఆశ్రమ పాఠశాలగా ఉంది. 3వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ప్రస్తు తం 54 మంది విద్యార్థులు విద్యనభ్యసి స్తున్నారు. ఐదుగురు ఉపాధ్యాయులు ఉండాల్సిన ఈ పాఠశాలలో ఇద్దరు డిప్యూ టేషన్‌పై వెళ్లారు. మిగిలిన ముగ్గురిలో ఇద్దరు సూదూర ప్రాంతాలైన ఖమ్మం, వైరా నుంచి రాకపోకలు సాగిస్తు న్నారు. వీరిలో ఒకరేమో లెక్కల మాస్టారు, మరోకరు సామాన్య శాస్త్రం బోదించే ఉపాధ్యాయులు వీరు 2023-24 ఆకాడమీ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు విద్య భోదించాల్సి ఉండగా కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ఆశ్రమ పాఠశాల అంశంపై ఎంహెచ్, ఎంఈవో, డిడిలకు విద్యా ర్థుల తల్లిదండ్రులు, స్థానికులు సమాచారం చేరవేసిన కూడా స్పందన లేకపోవడం విద్యార్థులకు శాపంగా మారింది.



**- సెల్‌ఫోన్ బిజి మాస్టార్లు -**

పాఠశాలకు రావడమే ఆరకోర... వచ్చినా కూడా విద్యార్థులకు పాఠాలు బోదించకుండా సెల్‌ఫోన్‌లో బిజీగా గడుపుతుంటారని విద్యా ర్థులు వాపోతున్నారు. నెలలు తరబడిన కనీసం ఒక్క పాఠం కూడా ముందుకు సాగడం లేదంటే వారు వ్యవహార శైలి ఏ స్థాయిలో ఉందో అర్దం చేసుకోవచ్చు. మండల స్థాయి వంటి అధికారుల అండదండలతో ఆడిందే ఆట, పాడిందే పాటగా కొనసాగుతోంది. సూదూర ప్రాంతం నుంచి అప్‌అండ్‌డౌన్ చేస్తూ పాఠశాల సమయం పాలన పాటించకుండా నిర్లక్ష్య దోరణి అవలంబిస్తున్నారు. నేటి బాలలే రేపటి ఫౌరులుగా తీర్చి దిద్దాల్సిన ఉపాధ్యాయులు ఈ పాఠశాలల్లో కలకితు రాలుగా మిగిలిపోతు న్నారు. పాఠశాల పేరును రూపుమాపుతూ ఇతర ఉపాధ్యా యులకు చేరో మార్గాన్ని అన్వేషించేలా వీరు తీరు ఉందంటే రేపటి తరానికి ఇచ్చే మార్గదర్శకం ఏమిటో అన్నదో కూడా చెప్పుకోవడానికి శూన్యంగానే మిగిలి పోయే దుస్థితి ఏర్పడింది. 54 మంది విద్యార్థుల భవిష్యత్తు అందకారం అయ్యే విధంగా మారింది.

**- విద్యార్థుల భవిష్యత్తు అందకారమేనా**

విద్యాబుద్దులు నేర్చుకొని భావిత రాలకు వెలుగులుగా మారాల్సిన విద్యార్థులు ఎటువంటి ఉన్నతమైన విద్య అభ్య సించకుండా అట్టడుగునా నెట్టివేయబడే విధంగా పాఠ శాలకు వచ్చి కూడా నాణ్యమైన విద్యను పొందలేని దయనీయ స్థితి ఇక్కడ ఏర్పడింది. ప్రధానమైన లెక్కలు, సామాన్యశాస్త్రం వంటి పాఠ్యాంశాల్లో వెనుక బడి పోతున్నారంటే ఆ విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్ధకం గానే మారే ప్రమాదం లేకపోలేదు. తల్లి దండ్రులు గంపెడాశతో పిల్లల భవిష్యత్తే పరమావదిగా తలంచి ఆశ్రమ పాఠశాలకు పంపిస్తే ఇటువంటి ఉపాధ్యాయుల వలన ఆ పాఠశాల పేరు ప్రతిష్టకు భంగం కలిగే దోరణి కనిపిస్తోంది. విద్యార్థుల జీవితం అందకారమేనా అనే దోరణికి పయనిస్తుంది.

**- కొందరు ఉపాధ్యాయులు విధులకు హాజరుకావడం లేదు - హెచ్ఎం గంగరాజు**

కరకగూడెం మండలంలోని చిరుమల్ల బాలుర ఆశ్రమ హైస్కూల్‌లోని ప్రైమరీ పాఠశాలల్లో కొందరు ఉపాధ్యాయులు స క్రమంగా విధులకు హాజరుకావడం లేదని ఆ పాఠశాల హెచ్ఎం గంగరాజు ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు. పాఠశాల దుస్థితి, ఉపాధ్యా యుల పనితీరు తదితర అంశాలపై హెచ్ ఎంను వివరణ కోరగా ఆయన స్పం దిస్తూ 5గురు ఉపాధ్యాయులు పని చేయాల్సి ఉండగా ఇద్దరు డిప్యూ టేషన్లపై బయటకు వెళ్లారని మిగిలిన ముగ్గురిలో ఇద్దరు ఉపాధ్యాయులు ఇతర సూదూర ప్రాంతాల నుంచి అప్‌అండ్‌డౌన్ చేస్తూ ఉన్నారని, వారు ఎప్పుడు వస్తారో ఎప్పుడు రారో కూడా తెలియని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ ఆశ్రమ పాఠశాల పరిస్థితులపై ఇప్పటికే పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని ఆయన వివరించారు.

**-అధికార యంత్రాంగం పర్యవేక్షణ ఏమైంది...?**

ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలపై అధికార యంత్రాంగం పర్యవేక్షణ కొరవడిందనే చెప్పుకోవాలి. ఉపాధ్యాయులు పాఠశాలకు ఎగనామం పెడుతుంటే ఎంహెచ్, ఎంఈవో, పివో వంటి అధికారులు ఏమి చేస్తున్నారనే ప్రశ్న ఉత్పనం కాక మానదు. అడవి గిరిజన బిడ్డలకు ఆసరాగా నిలిచే నాధుడే కనిపించడం లేదు. పేరుకు ఆశ్రమ పాఠశాలే అయినా విద్యార్థుల విద్యాబుద్దులు నాణ్యమైన విద్య ఇతర సదుపాయాల కల్పనపై దృష్టి కేంద్రిక రించకపోవడం శోచనీయంగా మారింది. జిల్లాకు పివో అన్ని తానై వ్యవహరిస్తున్నా కూడా గిరిజన బిడ్డల భవిష్యత్తును అందకారం చేస్తుం టే అటువంటి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోలేకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి. విద్యార్థుల భవిష్య త్తును దృష్టిలో ఉంచుకొని పనికి రాని ఉపాధ్యా యులను ఏరి పారేయాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. పాఠాలు బోదించాల్సిన ఉపాధ్యా యులు వారి విధులను విస్మరించి సెల్‌ఫోన్‌కే పరిమితమయ్యే ఇటువంటి ఉపాధ్యాయులకు తగిన పనిష్‌మెంట్ ఇవ్వడం ద్వారా విద్యార్థులకు న్యాయం జరుగుతుంది. తక్షణమే పాఠశాలను సందర్శించి వాస్తవ పరిస్థితులను విద్యార్థుల నుంచి అడిగి తెలుసుకొని ఇటువంటి ఘటనలు తిరిగి పునరావృత్తం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




మణుగూరు, మణుగూరు క్రైం, పినపాక, అశ్వాపురం, కరకగూడెం

## మొండికుంట డ్రైనేజీ నిర్మాణపనులు పున:ప్రారంభం

**వార్త ఎఫెక్ట్**

అశ్వాపురం,ఏప్రిల్01,ప్రభాతవార్త.



మొండికుంటలో నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులు పున:ప్రారంభ మయ్యాయి. గుత్తేదారు డ్రైనేజీ నిర్మాణ పనులను అర్ధాంతరంగా నిలిపి వేయడంతో మార్చి17న వార్త పత్రికలో ప్రచురించిన అస్తవ్యస్తంగా మొండికుంట డ్రైనేజీ నిర్మాణ పనులు కథనానికి స్పందించిన కాంట్రాక్టర్ నిర్మాణపనులు పూర్తి చేసేందుకు పూనుకున్నారు. డ్రైనేజీపై మధ్యమధ్యలో వదిలిన ఖాళీలలో సిమెంట్ బిళ్ళలను వేసేందుకు అదే ప్రదేశాలలో సిద్ధం చేస్తున్నారు.దీంతో త్వరలోనే మొండికుంటలోని ప్రధాన రహదారికి ఇరువైపులావున్న దుకాణదారుల ప్రజల సమస్యలు తీరనున్నాయి.

## సింగరేణి సీఅండ్ఎండీని కలిసిన సీఎంవోఏఐ అధ్యక్షులు లక్ష్మీపతిగౌడ్

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 1 :



సింగరేణి సంస్థ సీఅండ్ఎండీ ఎన్ బలరాం సోమవారం హైదరాబాద్‌లో సీఎంవోఏఐ అధ్యక్షులు టి.లక్ష్మీపతిగౌడ్ ఆధ్వర్యంలో సంఘం అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ నిర్దేశించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం పట్ల సీఅండ్ఎండీని ఘనంగా సన్మానించారు. సంస్థ డైరెక్టర్లు సత్యనారాయణ, ఎన్‌వీకే శ్రీనివాస్, జి.వెంకటేశ్వరరెడ్డి, అల్విన్‌లను కూడా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు టి.నర్సింహులు, పొనుగోటి శ్రీనివాస్, కిరణ్‌రాజ్‌కుమార్, టి.మోహన్‌రావు, డాక్టర్ విష్ణు, మదార్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి బందు లబ్దిదారులు యూనిట్లు పరిశీలించిన అధికారులు

పినపాక, ఏప్రిల్ 01, ప్రభాతవార్త



మండల వ్యాప్తంగా గత ప్రభుత్వ హాయంలో బిసిబంధు పొందిన లబ్దిదారులకు సంబంధించిన యూనిట్లను మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని సీతంపేట, పాతరెడ్డిపాలెం, ఉప్పాక, జానంపేట గ్రామాల్లో బిసి లబ్దిదారుల యూనిట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిసిబందు పొందిన యూనిట్లు ప్రారంభించారా లేదా అనే విషయాన్ని పూర్తిస్థాయిలో పరిశీలిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## మతోన్మాధ శక్తుల నుండి దేశాన్ని కాపాడుకోవాలి

**-సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 1 :



మతోన్మాధ శక్తుల నుండి దేశాన్ని కాపాడుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు, ఆ పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి మోకాళ్ళ మురళీకృష్ణ, జె.సీతారామయ్య, జి.నాగేశ్వరరావులు అన్నారు. సోమవారం స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ దాని మిత్రపక్ష పార్టీలను ఓడించాలని అన్నారు. మోడీ ప్రభుత్వం మతం పేరుతో సాగిస్తున్న విధ్వంసాన్ని తిప్పికొట్టాలన్నారు. ఈ సమావేశంలో పి.ఆదిలక్ష్మీ, మోకాళ్ళ రమేష్, ఉమా, లక్ష్మీ, రాధ, వినోద, కొండల్‌రావు, రవి పాల్గొన్నారు.

## రాజుపేటను సింగరేణి నిర్వాసిత గ్రామంగా గుర్తించాలి

**-మణుగూరు తహసీల్దార్‌కు సీఐటీయూ నాయకుల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 1 :



మణుగూరు మున్సిపాలిటీలోని రాజుపేట గ్రామాన్ని సింగరేణి నిర్వాసిత గ్రామంగా గుర్తించి ఆ గ్రామంలో ఉన్న కుటుంబాలకు నష్టపరిహారం, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ నాయకులు సత్రపల్లి సాంబశివరావు, సాల్కి, శాంతి, సక్రు, కృష్ణశివ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పోలీసుల విస్తృత తనిఖీలు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 1 :



మణుగూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం డీఎస్పీ రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో మణుగూరు సీఐ ఎస్.సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మూడు టీంలుగా ఏర్పడి పోలీసు స్టేషన్ పరిధిలోని పాన్‌షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో వాహన తనిఖీలు నిర్వహించి అనుమానితులను వివరాలు సేకరించి క్షుణ్ణంగా పరిశీలించారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో తనిఖీలు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ప్రసాద్, రాజేష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో ఆర్ఎస్ఎస్ కవాతు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 1 :

మణుగూరు పట్టణంలో సోమవారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పదసంచాల్ కవాతు నిర్వహించారు. మణుగూరు పట్టణంలోని ఫిష్ మార్కెట్ ఏరియా స్నేహ గార్డెన్ నుండి కిన్నెర కళ్యాణ మండపం వరకు ముందు బ్యాండ్ బృంధం నడుస్తుండగా క్రమ పద్ధతిలో 400 మంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ, మహబూబాబాద్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్, పొడియం బాలరాజు, వల్లభనేని నాగేశ్వరరావు, బి.వెంకటేశ్వర్లు, డాక్టర్ శేషగిరిరావు, శేషగిరి శర్మ, ఎల్.రమేష్, మణుగూరు, పినపాక, అశ్వాపురం, కరకగూడెం మండలాల నుండి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శభాష్ పోలీస్...!

**-ఆత్మహత్యయత్నానికి పాల్పడిన వ్యక్తిని కాపాడిన పోలీసులు**

**-అభినందనలు తెలిపిన స్థానిక ప్రజలు**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 1 :



శాంతి భద్రతలను కాపాడటంతోపాటు అత్యవసర పరిస్థితిలో వేగంగా స్పందిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు మణుగూరు పోలీసులు. మణుగూరు మండల కేంద్రంలోని చంద్రబాబునగర్ గ్రామానికి చెందిన గుగులోతు రవి సోమవారం ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయంచుకున్నాడు. ఈ ఆత్మహత్యకు పాల్పడే ముందు డయల్ 100కు కాల్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సమాచారం అందించాడు. అదే సమయంలో డ్యూటీ నిర్వహిస్తున్న కానిస్టేబుళ్ళ కె.కృష్ణ, బానోతు వీరలు వెంటనే స్పందించారు. రవి నివాసానికి హుటాహుటిన చేరుకున్నారు. అప్పటికే ఫ్యాన్‌కు ఉరివేసుకుని కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న రవిని ఇంటి తలుపులు పగలగొట్టి కిందకు తీసి కాపాడారు. దీంతో ప్రాణపాయం నుంచి రవి బయటపడ్డారు. అయితే తాను ఆత్మహత్య చేసుకునే ముందు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వెళ్లి అతడి ప్రాణాలు రక్షించిన పోలీసులకు స్థానికులు అభినందనలు తెలిపారు.

## ఆరోగ్య కేంద్రం సేవలను వినియోగించుకోండి

**వైద్యులు దుర్గాభవాని**

పినపాక, ఏప్రిల్ 01, ప్రభాతవార్త



స్థానిక ప్రజలు ప్రస్తుత వాతావరణ రీత్యా జ్వరానికి సంబంధించిన ఎటువంటి లక్షణాలు ఉన్నా వెంటనే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అన్ని రకాల జ్వర పరీక్షలు అందుబాటులో ఉన్నాయని వైద్యాధికారిణి దుర్గ భవాని తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని చింతల బయ్యారం గ్రామంలో సోమవారం సిబ్బందితో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించారు. సర్వేలో భాగంగా జ్వర పీడితులకు సంబంధించిన రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ దుర్గాభవాని స్థానికులతో మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రయివేట్ ఆస్పత్రిలో చేయించుకున్న టెస్టుల్లో డెంగ్యూ కేసులు వచ్చాయని సమాచారం రావడంతో ఇంటింటి జ్వర సర్వే చేశామని తెలిపారు. చింతల బయ్యారంలో 53 గృహాలను సందర్శించి 126 మందిని పరీక్షించి 31 మంది నుంచి రక్త పరీక్షలు నిర్వహించామని తెలిపారు. గ్రామంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి సుష్మ, హెల్త్ అసిస్టెంట్లు ప్రవీణ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోండి

పినపాక, ఏప్రిల్ 01, ప్రభాతవార్త



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. రైతుల కోసం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోల కేంద్రాలను వరి ధాన్యం పండించిన రైతులు సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పినపాక సీఈఓ సునీల్ తెలిపారు. పినపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని ఇ.బయ్యారం, జానంపేట, గోపాలరావుపేట, దుగినేపల్లి గ్రామాల్లో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. వరి ధాన్యం పండించిన రైతులు దళారులకు తమ ధాన్యాన్ని అమ్ముకుని మోసపోకుండా మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ధాన్యాన్ని ఆరబెట్టుకుని తాలు లేకుండా రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని సూచించారు. కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు సమన్వయంతో వ్యవహరించి ధాన్యం కొనుగోలు సాఫీగా సాగేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఆధార్ అప్డేట్‌కు అన్నీ అవస్థలే!

### -గుండాలలో ఆధార్అప్డేట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి
### -రోజులు తరబడి తిరిగినా అప్డేట్ అవస్థలు



గుండాల, ప్రభాతవార్త: ప్రస్తుతం ప్రభుత్వ, ప్రయివేటు శాఖాల్లో ఏ పనులు జరగాలన్నా ఆధార్ తప్పనిసరి. ఆధార్ కార్డు లేకుంటే పనులకు పుల్‌స్టాఫ్ తప్పదు. గతంలో దిగిన ఆధార్ కార్డులలో నిక్షిప్తమై ఉన్న విషయాలలో ఏ ఒక్క చిన్న తప్పుఉన్నా ఆన్‌లైన్‌లో సంబందిత ఖాఖలు రిజక్ట్ చేస్తున్నాయి. వీటిని పరిష్కరించుకునేందుకు మార్పులు చేర్పులు చేసుకోవచ్చునే అవకాశం ఉన్నప్పటికీ వాటిని సరిచేసుకునేందుకు మారుమూల ఆదివాసీ, గిరిజన, గిరజనేతర ప్రజలు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ముసలి ముతక, చంటి బిడ్డల తల్లులు ఆధార్ కేంద్రాల వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి. ఒక్క రోజులో పనిపర్తయ్యే పరిస్తితి లేనే లేదు. రోజుల తరబడి ఆధార్ సెంటర్‌లకు పరుగులు పెట్టాల్సిందే. రోజు వారీ కూలీ చేసుకుని బతుకులీడ్చే ప్రజలు ఆధార్ అప్డేట్స్ కోసం కూలి పనులను వదిలేసి ఆర్థికంగా ఇబ్బందులను సైతం ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి. ఆధార్ అప్డేట్ కోసం నరకయాతన పడుతున్నామని తమ వద్ద కూడా ఆధార్ అప్డేట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని గుండాల మండల ప్రజలు లభోదిభో మంటున్నారు. ఇల్లెందుకు రావాలంటే 60కిలో మీటర్ల మేర ప్రయాణం చేయాల్సి వస్తుందని. పోనీ ఒక్క రోజులో పని పూర్తవుతుందా అంటే ఆన్‌లైన్ మోరయింపులు, సరైన ఆధారాలంటూ ఆధార్ సెంటర్ల దగ్గర పడికాపులు కాయాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 18000కు పైగా జనాభాగల ఈ ప్రాంతంలో ఆధార్ అప్డేట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తే గిరిజన, గిరజనేతర అమాయక ప్రజలు వ్యయప్రయాసాలతోనే కాకుండా సమయం సమయం కలిసొచ్చే అవకాశం లేకపోలేదని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ పథకాలన్నింటికీ ఆధార్ తప్పని సరికావడంతో ప్రజలు ఆందోళనకు గురవుతూ మానసికంగా, ఆర్థికంగా ఆధార్ అప్డేట్‌కోసం పడుతున్న తిప్పలు తప్పుతాయని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం గుండాల తహస్థిర్‌కు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్(ప్రజాపంథా) మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, ప్రగతిశీల యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు సనప కుమార్, పూనెం మంగయ్య, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి భానోత్ నరేందర్, మండల నాయకులు తెల్లం రాజు, కోడూరి జగన్ మోకాళ్ల ఆజాద్, ఈసం కృష్ణ, కుంజ నరేశ్, ఈసం లక్ష్మినారాయణ, ఊకే శ్రావణ్, ఈసం ప్రభాకర్ ఎట్టి వెంకన్న, పూనెం ప్రభాకర్ తదితరులు కలసి సమస్యను వివరించి వినతి పత్రాన్ని అందజేశారు పాల్గొన్నారు.

# బుగ్గపాడు ఆదివాసీలపై దాడులను ఖండించాలి



ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త: బుగ్గపాడు ఆదివాసీలపై జరిగిన దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎన్డీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అటవీశాఖ అవలంభిస్తున్న ద్వంద వైఖరివల్లె దాడులకు దారితీసిందని ఆరోపించారు. బుగ్గపాడు పరిధిలోగల సర్వే నెంబర్ 343,359లో గల 400 ఎకరాల భూమిలో ప్రభుత్వం 50 సంవత్సరాల క్రితమే రైతులకు పట్టాలిచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో వీ.యస్.ఎస్ పేరుతో అటవీశాఖ ఆభూములను తీసుకుని జామాయిల్ నాగుచేసి వచ్చిన ఆదాయంలో రైతులకు అందజేస్తామని చెప్పారని కానీ యూకలిప్టస్ సాగుచేస్తూ వచ్చిన ఆదాయాన్ని కొంత మంది రైతులకే ఇచ్చిందని తెలిపారు. అనంతరం రైతులు తమ భూములు తాము సాగుచేసుకుంటామని హక్కుపత్రాలు ఇవ్వాలని పలుమార్లు అధికారులకు అర్జీలు పెట్టాకున్నా పట్టించుకోలేదని పేర్కొన్నారు. చంద్రాయపాలె రైతులు ఆ భూములలో నరికిన జామాయిల్‌లను శుభ్రం చేస్తుండగా పనులను నిలిపివేయాలని తెలపడంతోనే సమస్య జఠిలమైందన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే విచారణ కమిటీని ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ భవిష్యత్తులో ఇటువంటి దాడులకు ఆస్కారం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుపాకుల నాగేశ్వర్‌రావు, వై.ప్రకాశ్, వై.జానకి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యం



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అన్నారు. సోమవారం ఇల్లెందు నుంచి భద్రాచలం వెళ్లే కార్యక్రమాల్లో భాగ్యంగా ఇల్లెందుతో పాటు పలు గ్రామాల్లోని ప్రజలను కలసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అందుకు కృతజ్ఞతలను తెలియజేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే కేంద్రంలో ఏలాగూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఫలితంగా రాష్ట్రం అందించే సంక్షేమ పథకాలతో పాటు పార్లమెంట్ సభ్యుడిగా ఇక్కడ అభివృద్ధికి అధిక నిధులను కేటాయిస్తానని హామీ ఇచ్చారు. పేద ప్రజల సొంతింటి కళ నిజం కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరిగిందని మళ్లీ మరింత మంది ప్రజలకు ఆ లబ్ది చేకూరుతుందని అన్నారు.

ఇల్లెందు నియోజకవర్గం కాంగ్రెస్‌కు కంచుకోట లాంటిదని అలాంటిది ప్రత్యర్థులకు ఏ మాత్రం డిపాజిట్‌లు రాకుండా రానున్న ఎన్నికల్లో మరింత మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్త వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.





## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# కిరణ్ సంస్మరణ సభ



ఇల్లందు,అర్బన్,ఏప్రిల్ప్రబాతవార్త1: ఇఫ్టూ అనుబంధ తెలంగాణ ప్రోగ్రేసీవ్ ఆటో ఆండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ టిప్పర్స్ డ్రైవర్స్ సోమవారం కరెంటాఫీస్ అడ్డా వద్ద ఇఫ్టూ రాష్ట్ర నాయకుడు వడ్లకొండ కిరణ్ సంస్మరణ సభను వాంకుడోత్ నరేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానకి ముఖ్య అతిథిగా హజరైన రాష్ట్ర ప్రధానకార్యదర్వి పాయం వెంకన్న పాల్గొని మాట్లాడుతూ,నిత్యం కార్మిక సమస్యలపై పోరాటం చేస్తు కార్మికులే తన కుటుంబంగ భావించే కిరణ్ మార్చి 21నఆనార్యోగంతో మృతి చెందటం కార్మిక లోకానికి తీరని లోటు అన్నారు.హైద్రాబాద్,రంగారెడ్డి,మేడచ్చల్ జిల్లాల్లో యూనియన్ బలోపేతానికి అయన చేసినసేవలు వెలకట్టలేనిదన్నారు.నేటితరం నాయకులు అయన ఆశయ సాధన కోసం పనిచేయాలన్నారు.అనంతరం ఆయన ఆత్మశాంతి కోసం రెండు నిమషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో గుగులోత్ మదర్,ఆశోక్,కమలాకర్,రవి,రాజేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పనివేళల్లో మార్పులు చేయాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు పురపాలకం పరిధిలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల పనివేళల్లో మార్పులు చేయాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి యాకూబ్‌షావళి అన్నారు. ఈ మేరకు సోమవారం ఇల్లెందు మున్సిపల్ కమిషనర్ యాదగిరిని కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి విజృభిస్తున్న వేళ పని సమయంలో కార్మికులు ఎండదెబ్బకు గురై అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందని ఈ విషయాన్ని కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పనివేళల్లో మార్పులు చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో సైతం వేసవి సమయంలో పనివేళల్లో మార్పులు చేశారని కమిషనర్‌కు విన్నవించారు. పనివేళల్లో మార్పులు చేయని పక్షంలో వేసవి దృష్ట్యా కార్మికులు అనారోగ్యానికి గురై ఇబ్బందులు ఎదుర్కనే పరిస్తితి నెలకొంటాయని తెలిపారు. ఇప్పటికేరాష్ట్రంలో ఎండతీవ్రతలు అధికమయ్యాయని, వేడిగాలులు వీస్తున్నాయని తెలిపారు. వెంటనే పనివేళల్లో మార్పులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు అంకుషావళి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ, కార్మికులు నాయిని కృష్ణ, వెంకన్న, వేణు, ఉమా, దుర్గా, అరుణ, వరలక్ష్మి, రామచంద్రయ్య, కృష్ణవేణి, అనిల్ పాల్గొన్నారు.

## కల్లూరుగూడెంలో ఫామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించండి

### నేడు వ్యవసాయ మంత్రి తుమ్మలను కలవనున్న రైతులు



సత్తుపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: ఫామాయిల్ ఫ్యాక్టరీ కొరకు గత రెండేళ్ల క్రితం ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ రాష్ట్ర నూనె గింజల ఉత్పత్తి సమాఖ్య లిమిటెడ్ (ఆయిల్ ఫెడ్)కు కేటాయించిన 41 ఎకరాల భూ విస్తీర్ణంలోనే ఫామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించాలని రైతులు సమావేశమై సోమవారం తీర్మానించారు. నియోజకవర్గంలోని వేంసూరు మండలం, కల్లూరు గూడెం గ్రామంలో గత రెండేళ్ల క్రితం ఆయిల్ ఫెడ్ అధికారులు అధునాతన టెక్నాలజీతో ఫామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించాలనే దృష్టితో 41 ఎకరాల భూమిని కలెక్టర్ అనుమతితో స్వాధీనం చేసుకోవడం జరిగింది. భూమి చుట్టూ ఇటీవల రూ. 1 కోటి అంచనాతో ప్రహరీతో పాటు పెన్సింగ్‌ను ఏర్పాటు చేశారు. ఇంటర్నేషనల్ స్థాయిలో ఎక్కడా లేని విధంగా రూ.220 కోట్లు అంచనా వ్యయంతో గంటకు 30 నుండి 90 టన్నుల సామర్థ్యంతో అధునాతన టెక్నాలజీతో నిర్మించడానికి (టిపిఆర్) రిపోర్టులు తయారు చేసి ఆయిల్ ఫెడ్ పంపించడం జరిగింది. కొందరు వ్యక్తులు ఫ్యాక్టరీ నిర్మించవద్దని అడ్డు తగులుతున్నారనే విషయంపై ఫామాయిల్ రైతులకు తీవ్ర నిరాశ కలగడంతో వేంసూరు మండలంలోని దాదాపు 20 గ్రామాలకు చెందిన సుమారు 150 మంది రైతులు పార్టీలకు అతీయుతంగా సమావేశమయ్యారు. మండలంలోని మర్లపాడు గ్రామంలో కేశవరెడ్డి అనే రైతు ఇంటి వద్ద సోమవారం ఫామాయిల్ రైతులు సమావేశమైన ఒకరిద్దరు వ్యక్తులు ఫ్యాక్టరీ నిర్మించవద్దని వ్యతిరేకించిన మాత్రాన ఆయిల్ ఫెడ్ అధికారులు పట్టించుకోవద్దని, ఈ ఫ్యాక్టరీ నిర్మించడం వల్ల వేలాది మంది రైతులతో పాటు ఎంతో మంది యువకులకు, కూలీలకు ఉపయోగపడుతుందని రైతులు అంతా ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇక్కడ ఫ్యాక్టరీ నిర్మిస్తే వేంసూరు, సత్తుపల్లి, పెనబల్లి, కల్లూరు మండలాల్లో 20 వేల ఎ కరాల విస్తీర్ణంలో రైతులు సాగు చేస్తున్న ఫామాయిల్ గెలలను ఈ ఫ్యాక్టరీకి తీసుకురావడానికి వీలుంటుందని ప్రస్తుత కలెక్టర్ 2022 మే 31వ తేదీన ఆయిల్ ఫెడ్‌కు 41 ఎక రాల భూమిని స్వాధీనం చేశారని ప్రముఖ రైతు నాయకుడు బండి గురునాథ రెడ్డి సమావేశంలో వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అప్పారావుపేట, అశ్వారావుపేట ప్రాంతాల్లో ఉన్న ఫామాయిల్ ఫ్యాక్టరీలకు ప్రస్తుతం 50 కి. మీటర్ల దూరం మేర ఈ గెలలు తీసుకెళ్లాల్సి వస్తుందని, అదే ఈ ఫ్యాక్టరీ నిర్మిస్తే అంత దూరం వెళ్లకుండా రైతులకు సులభంగా ఉంటుందని గురునాథ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ అ నుమతించిన స్థలంలో ఫామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించాలని మండలంలోని పలు గ్రామాల నుండి వ చ్చిన ఫామాయిల్ రైతులు ఏకగ్రీవంగా తీర్మాణం చేసిన వినతిపత్రాన్ని వేంసూరు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం రైతులు ఇవ్వడం జరిగింది. ఈ ఫ్యాక్టరీ ఇదే స్థలంలో ప్రైవేటు రంగంకు ఇవ్వకుండా ప్రభుత్వ రంగంలోనే నిర్మించాలని తీర్మాణించిన ప్రతిని ఇవ్వడానికి మంగళవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ గిడ్డంగుల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును దమ్మపేట మండలం,గండుగులపల్లిలోని ఆయన స్వగృహంలో మంగళవారం కలిసి ఇవ్వనున్నట్లు ఫామాయిల్ రైతులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఫామాయిల్ రైతులు వెల్లి జగన్మోహన్‌రావు, రామారి గంగరాజు, మందపాటి కేశవరెడ్డి, ఫైజుద్దీన్, అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎర్రా సత్యం, నర్సింహారావు, రాంబాబులతో పాటు దాదాపు 100 మందికి పైగా రైతులు మండలంలోని కందుకూరు, భరణిపాడు, మర్లపాడు, లింగపాలెం, కుంచపర్తి, కొండెగట్ల, శంభునిగూడెం, రామన్నపాలెం, వేంసూరు, భీమవారం, కల్లూరు గ్రామం తదితర గ్రామాల నుండి రైతులు హాజరైనారు.

## మంచినీటి సరఫరా సకాలంలో విడుదల చేయాలి

కార్పొరేషన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:- నగరంలో కార్పొరేషన్ పరిధిలో మంచినీటి సరఫరాను సకాలంలో విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మార్త వీరభద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో సోమవారం డిప్యూటీ కమీషన్ సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు.గత నెల రోజులుగా తాగునీరు దొరక్క ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచినీరు సరఫరా ఉదయం వస్తుందో, మధ్యాహ్నం వస్తుందో, అసలు రాదో తెలియక ఎదురుచూడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. సమయపాలన లేకుండా రాత్రి 11గంటలకు మంచినీళ్లు సరఫరా చేస్తున్నారని నిద్రించే సమయంలో నీటి సరఫరా చేయుట వలన మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. .మంచినీటి సరఫరా సకాలంలో విడుదల చేయాలని అధికారులను వేల్పుల సుధాకర్, దాసరి మధుసూదన్‌రావు, దనియాకుల వెంకన్న నారాయణ యాదవ్, మహేందర్‌సింగ్, జిల్లెల నాగరాజు, రవిగౌడ్, శ్రీ వెంకట శ్రీనివాస్, కొప్పుల లక్ష్మీనరసింహం పాల్గొన్నారు.

## నేడు రైతులకు రైతు నేస్తం ద్వారా అవగాహన

దమ్మపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మండలంలోని రైతులకు దృశ్య శ్రావణ మాధ్యమం ద్వారా అవగాహన కార్యక్రమం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ములకలపల్లి రైతువేదిక వద్ద జరుగు ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, అధికారులు రైతులు పండించే పంటలు, వివిధ రకాల యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలు వివరిస్తారని కావున ఉదయం 9గంటల నుండి జరుగు ఈ కార్యక్రమానికి రైతులు హాజరు కావాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం




అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 01, ప్రభాతవార్త గు ంపెన సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని పలు గ్రామాలలో ధాన్యం కొనుగోలుకేంద్రాలను వ్యవసాయాధికారులు ప్రారంభించారు. ఈ సందర్బంగా మండల వ్యవసాయాధికారి శీలంచంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని గుంపెన, ఊటుపల్లి, తెలిజెర్ల, నామవరం, అబ్బుగూడెం, అన్నపురెడ్డిపల్లిగ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోని ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వ నిబందనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని కోరారు.

## వేసవి తీవ్రతపై కూలీలకు అవగాహన



అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 01, ప్రభాతవార్త మండల పరిధిలోని గుంపెన కాలనీ జామాయిల్ తోటలో పనులు చేస్తున్న కూలీలకు సోమవారం ఎర్రగుంట ప్రభుత్వ వైద్యాధికారిణి ప్రియాంక వేసవి తీవ్రతపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహనకల్పించారు. వీలైనంత వరకు నీడపట్టున ఉండి పనులు చేసుకోవాలని, నీరు ఎక్కువగా తీసుకోవాలని, తల తిరగటం, జ్వరం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలనిసూచించారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసి ఎలా వాడాలో వివరించారు. ఈమె వెంట వైద్య సిబ్బంది వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, ప్రేమలత, తదితరులు ఉన్నారు.

## పాన్ షాపుల్లో తనిఖీలు

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 01, ప్రభాతవార్త మత్తు పదార్థాల విక్రయాల అరికట్టేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం మండలంలోనిపలు పాన్ షాపుల్లో ఎస్సై చంద్రశేఖర్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఇటీవలికాలంలో యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, యువత చెడు వ్యసనాలకుఅలవాటు పడకుండా చూసుకోవాల్సి బాధ్యత తల్లి, దండ్రులదేనన్నారు. మండలంలో మత్తుపదార్థాలు విక్రయించినా,సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.




### అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## ప్రజాపంథా పార్టీలో పలువురు చేరిక




అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: బిఎస్పీ పార్టీకి చెందిన ఆరుకుటుంబాలు ఆ పార్టీని వీడి సిపిఐఎంఎల్ ప్రజాపంథా మాస్‌లైన్ పార్టీలో చేరారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రజాపంథా మాస్‌లైన్ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి బిఎస్పీ నాయకులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్‌లైన్ ఉద్యమాలు నిర్వహిస్తుందని అంతిమంగా ఈ దేశంలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం చేయడానికి కృషి చేస్తుందని అన్నారు. పార్టీలో చేరిన వారిలో బిఎస్పీ మండల అధ్యక్ష, కార్యదర్శులు పొదిలి వెంకటేశు, కేశిబోయిన శివలతో పాటు పలు కుటుంబాల వారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్, అమర్లపూడి రాము, కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుడిలా టిఫిన్ చేసిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ సామాన్యుడిలా టిఫిన్ చేసి ఆశ్చర్యపరిచారు. ఎమ్మెల్యే జారె విసన్నపేటలో జరిగే వివాహానికి వెళుతూ బుగ్గపాడు మార్గమధ్యలో రోడ్ పక్కన బండి హోటల్‌లో టిఫిన్ చేశారు. నేను ఎమ్మెల్యే అనే అహం లేకుండా సాధారణ వ్యక్తిలా తింటూ అక్కడ ప్రజల్ని, అభిమానుల్ని ఆయన ఆప్యాయంగా పలకరించారు. ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ నాయకులు జూపల్లి ప్రమోద్, సూరానేని ఫణి, శ్రీకాంత్, మధుర, నవీన్, బాబి, రాజేష్ పాల్గొన్నారు.

## చిన్నారికి నివాళులర్పించిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మెచ్చు వెంకటేశ్వరావు కుమార్తె అనారోగ్యంతో సోమవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ చిన్నారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మాజీ జెడ్పీటీసి బత్తుల అంజి, కాంగ్రెస్ నాయకులు తాండ్ర ప్రభాకర్, కారం సుధీర్, తిరుపతిరెడ్డి, సురభి, రాజేష్ పాల్గొన్నారు.

# గ్రామాల్లో విహారయాత్రల స్పెషల్ అధికారుల పాలన

## కంపు కొడుతున్న పారిశుధ్యం నీటికి నోచుకోని ప్రకృతి వనాలు- ప్రేక్షక పాత్రలో పంచాయతీ కార్యదర్శులు

**కారేపలి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**

గ్రామ పంచాయితీల మౌలిక సదుపాయాలు సమకూర్చే క్రమంలో గత ప్రభుత్వం లక్షలాది రూపాయల నిధులతో దంపింగ్ యార్డ్ పల్లె ప్రకృతి వనాలు వైకుంఠ దామాలు నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు అయితే వాటి పర్యవేక్షణ బాధ్యత పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవలసి ఉండగా నేడు పూర్తిగా విస్మరించడంతో అనేక గ్రామాల్లో పారిశుద్ధ్యం పడక వేసి దుర్గంధం వెదజల్లుతూ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది ఇటీవల అనేక గ్రామాల్లో వందలాది



మంది ప్రజలు వైరల్ జ్వరాలకు గురికావడానికి ఇదే ప్రధాన అంశంగా చెప్పవచ్చు ప్రస్తుతం ప్రజా ప్రతినిధుల పరిపాలన ముగియడంతో గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియమించబడ్డ వారు విహారయాత్రల పది రోజులకు ఒకసారి పంచాయతీ సందర్శించి వెళ్లడమే కానీ స్థానికి సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారు కొంతమంది ప్రత్యేక అధికారులను ఇదేమిటి అని ప్రశ్నిస్తే పంచాయతీలకు నిధులు రావడం లేదని ఎలా పనులు నిర్వహించాలని సమాధానం ఇవ్వడం గమనార్హం ఉన్న వనరులతోనే స్థానిక సమస్యలు పరిష్కరించే అవకాశాలు ఉన్న సంబంధిత అధికారులు దాటవేత ధోరణి అనుసరించడం ఆశ్చర్యం వేస్తుంది దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి కారేపల్లి మండలంలోని 41 గ్రామపంచాయతీలకు ఇటీవల సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియవించింది,



ఎప్పుడైతే ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించిందో అప్పటి నుండి గ్రామ పంచాయతీలలో పాలన అస్తవ్యస్తంగా మారింది గ్రామాలలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న పరిస్థితి నెలకొంది. అనేక పంచాయతీలలో వైకుంఠధామాలు డంపిగ్ యార్డ్‌లు ప్రారంభానికి కూడా నోచుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది అసలు కొన్ని గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారులు మాకు తెలియదు అంటూ స్థానికులు తెలుపుతుండటం ఆశ్చర్యం కలిగిస్తుంది ప్రత్యేక అధికారులు తమ గ్రామాలకు వస్తారని, ఏదో అభివృద్ధి చేస్తారని ప్రజలు ఆశించారు కానీ ఎవరో వస్తారని, ఏదో చేస్తారని, ఎదురు చూసి



మోసపోకుమా అని ఒక సినీ కవి అన్నట్లు గ్రామాలకు ప్రత్యేక అధికారులు నియమించిన ఎలాంటి ప్రయోజనం చేకూర పోవడంతో గ్రామంలో పారిశుధ్ధ్యం పడకేసింది. హరితహారం మొక్కలు నీళ్లో రామచంద్ర అంటూ నీటి కోసం తపిస్తున్నాయి, మండల పరిధిలోని గుంపెళ్ళగూడెం పంచాయతీ కి సంబంధించి ప్రకృతి వనం మాదారం చెరువు కట్టపై ఏర్పాటు చేశారు నేడు చూట్టూ ఫినిషింగ్ పడిపోవడంతో పాటు మొక్కలు ఎండిపోయి చెట్ల సంరక్షణ కరువైంది ఈ మొక్కల సంరక్షణకు వేలాది రూపాయలు ఖర్చు చేసిన నేడు నిరుపయోగంగా మారింది ఇకపోతే అనేక గ్రామపంచాయతీలలో చెత్తాచెదారం డంపింగ్ యార్డ్ లో వేయకుండా గ్రామాలకు సమీపంలో ప్రత్యక్షమవడం మనకు కనపడుతుంది సేంద్రియ ఎరువుల తయారు చేస్తున్నామని గతంలో ఎంతో అట్టహాసంగా అనేక పంచాయతీలలో పనులు ప్రారంభించిన నేడు ఏ పంచాయతీలో నూ వినియోగించడం లేరు ఇక




గ్రామాలలో ఎవరికైనా ధృవీకరణ పత్రాలు కావాలంటే గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి చూస్తే, అధికారి కనిపించక ఎవరితో మొర పెట్టుకోవాలో తెలియక ఏం చేయాలో దిక్కుతోచని స్థితితో కొట్టుమిట్టాడుతున్నారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించిందని, వారి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాల్సి ందని చాలా గ్రామాల్లో ప్రజలకు తెలియకపోవడం ఆ దిశగా అధికారులు అవగాహన కల్పించకపోవడం విచారకరం. ఈ విషయమై ఎంపీడీవోను వివరణ కోరడానికి ప్రయత్నించగా ఆయన తాను సెలవేలో ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికైనా మండల అధికారులు జోక్యం చేసుకొని గ్రామ పంచాయతీలలో డంపింగ్ యార్డ్ లను వినియోగించడంతోపాటు హరితహారం మొక్కలకు నీరు పెట్టడం పారిశుధ్యాన్ని ప్రతిరోజు తొలగించే క్రమంలో చర్యలు తీసుకోవాల్సి నవసరం ఎంతైనా ఉంది.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## సత్సంగం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**కారేపల్లి, ఏప్రిల్ 1,, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన కారేపల్లి బస్టాండ్ సెంటర్లో పెద్దమ్మ తల్లి సత్సంగం ఆధ్వర్యంలో సద్గురు ఫౌండేషన్ చలివేంద్రముల సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం చలివేంద్రాన్ని కారేపల్లి ఎస్సై రాజారాం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సత్సంగం ఏర్పాటు చేయడం గ్రామాలకు మంచి పరిణామం అని పేర్కొన్నారు. సత్సంగాలతో నేటి ఆధునిక సమాజంలో ప్రశాంతమైన జీవన విధానం అభిస్తుందనానరు. ఎండాకాలంలో మండల కేంద్రానికి అనేక మంది ప్రజలు వస్తుంటారని వారి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్ర ఏర్పాటు నిర్ణయం అభినందించదగ్గ విషయం అన్నారు. సద్గురు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు ఈ కార్యక్రమంలో చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి సత్సంగం సభ్యులు మైలవరపు సాయి భరత్, చిన్ని శ్రీనివాసరావు, సూర్యదేవర వెంకటేవ్వర్లు, చౌడవరపు రమేష్, ఒరుగంటి రాజు, చిరునోముల రామారావు, ఎర్ర చక్రపాణి, తురక నారాయణ, చిరునోముల మధుబాబు, కంచి రమేష్, పేర్ని వెంకటేశ్వర్లు, మైలవరపు లావణ్య, ఒరుగంటి మాధవిలత, చౌడవరపు కవిత, మంజులబుబ్, గిరి, పూజారి మల్లికార్జున శర్మ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతను పూడిపించిన మేదరి టోనీ



**కారేపల్లి,ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**

కారేపల్లి మండల కేంద్రంలో ని కాంగ్రెస్ పార్టీ మండల కార్యలయం ఎదురుగా, అంబేద్కర్ సెంటర్ వద్ద ఆర్ అండ్ బి రోడ్డుపై ఇటీవల మిషన్ భగీరథ పైప్లైన్ సంబంధించి లీకేజీ పనులు పూర్తి చేయగా రహదారి మార్గంపై రెండు లో తైన గుంటలు ఏర్పడ్డాయి ప్రధాన రహదారి మార్గం కావడంతో వాహనాలు దారులకు ప్రమాదాలు జరిగే అవకాశం నెలకొంది ఈ విషయాన్ని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి వీర ప్రతాప్ టోనీ సోమవారం స్వయంగా దగ్గరుండి సిమెంట్ కాంక్రీట్ తో మరమ్మతులు పూర్తి చేశారు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఆర్ అండ్ బి రోడ్డు క్రింద ఉన్న పైపులు పగిలి నీళ్లు పైకి రావడంతో, ప్రయాణికులకు అసౌకర్యంగా ఉండడంతో, ఇటీవల ఆ ఆర్ అండ్ బి రోడ్డుపై కొంతమేర యంత్రాలతో డ్రిల్లింగ్ చేసి, పైపులను మరమ్మతులు చేశారు. ఈ క్రమంలో ఏర్పడిన పెద్ద గుంత అలాగే ఉండడంతో, ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది, విషయం గమనించిన ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి టోనీ సోమవారం ఆ గుంతలో కంకర రాళ్లు నింపి, సిమెంటుతో ప్లాస్టింగ్ చేయించారు దీంతో అక్కడ గుంత పూడిపోయి, రోడ్డు యధావిధిగా తయారైంది, తన సొంత ఖర్చుతో గుంతను పూడిపించి, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేసిన వీర ప్రతాప్ ను మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## పులిగుట్టను సందర్శించిన ఖమ్మం జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్‌కుమార్



**వైరా,(కొణిజర్ల) ఏప్రిల్01,ప్రభాతవార్త:**

వైరా మండలం గొల్లపూడి పొలిమేరల్లో గల పురాతన స్వయంభూ నరసింహాక్షేత్రం పులిగుట్టను ఖమ్మం జిల్లా అడిషనల్ ఎస్పీ ఏ.నరేష్‌కుమార్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాచీనత, ప్రశాంత వాతావరణాన్ని ప్రశంసించారు. ఆలయ పూజారులు గట్టు రవికుమార్, అధికారులు, భక్త బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి వారి శేష వస్త్రం, చిత్రపటంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి సీతారాములు, మిట్టపల్లి సతీష్, షేక్ సైదా, గాజుల శ్రీను, మద్దిరాల నర్సింహారావు, పసుపులేటి వెంకయ్య, రామకృష్ణ, సలీం, ఉపాధ్యాయులు, చావా శ్రీనివాసరావు, గూడపాటి సూర్యం, ఆలయ గుమస్తా దిరిశాల శ్రీనివాసరావు, వైరా ఎస్సై భాగ్యరాజ్ వంశీకృష్ణ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు 10వేలు వితరణ



**కారేపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని గాదెపాడు గ్రామానికి చెందిన మామిడి పోచమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. పేద కుటుంబం కావడంతో గాదేపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎంపిటిసి భూక్యా సోనీ జాంలా నాయక్ ఆధ్వర్యంలో సోమవారం దశదిన కర్మలకు గాను మృతురాలి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల నగదును వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూక్యా జాంలా నాయక్, దాచేపల్లి శ్రీనివాసరెడ్డి, జంపాల వెంకన్న, సట్టు నాగేష్, ధారావత్ హరియా, గుగులోత్ రాంబాబు, బత్తుల బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆసక్తి గల కోర్సులలో చేరి ఉజ్వల భవిష్యత్తును సాకారం చేసుకోండి

## - విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కౌన్సిలర్ పుట్టా శ్రీనివాస్

తల్లాడ, ఏప్రిల్ 01, ప్రభాతవార్త

విద్యార్థులు పాఠశాల విద్యానంతరం ఆసక్తి గల కోర్సులలో చేరి ఉజ్వల భవిష్యత్తును సాకారం చేసుకోవాలని, ఎంచుకున్న రంగంలో ఉన్నతంగా స్థిరపడాలని ప్రముఖ విద్యావేత్త, కెరీర్ గైడెన్స్ కౌన్సిలర్ పుట్టా శ్రీనివాస్ కోరారు. సోమవారం మండల పరిధిలోని కుర్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యూన్సీరాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పదవ తరగతి అనంతరం ఇంటర్మీడియెట్, పాలిటెక్నిక్, ఐటిఐ, అగ్రి కల్చర్ కోర్సులు ఉన్నాయని, తమ తమ ఆశక్తులను బట్టి ఆయా కోర్సులలో చేరాలని సూచించారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆహార



ధాన్యాల కొరత సమస్యను అధిగమించడానికి వ్యవసాయ శాస్త్రవేత్తగా, పునరుత్పాదక వనరులను శక్తులను తయారుచేయడానికి ఒక మంచి ఇంజనీర్‌గా, సైన్స్ రంగంలో కృషిచేసి ఒక మంచి వైద్యుడిగా అనేక రకాల మందులను తయారుచేసే శాస్త్రవేత్తగా ఎదగడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. వీటన్నింటితో పాటు బ్యాంకింగ్, రైల్వే, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, చార్టెడ్ అకౌంటెంట్ తదితర కోర్సులు ఉద్యోగ భవిష్యత్తును కలిగి ఉన్నాయన్నారు. నర్సింగ్, పారామెడికల్, ల్యాబ్ టెక్నాలజీ కోర్సులు కూడా స్వయం ఉపాధిని కల్పించే విధంగా ఈ రోజు ఉన్నాయన్నారు. ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన కంప్యూటర్ సైన్స్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ, మిషన్ లెర్నింగ్, డాట్ నెట్ తదితర కోర్సులకు ఎంతో ఆదరణ ఉందన్నారు. మీరు మీకు అభిరుచి ఆసక్తి ఉన్న కోర్సులను ఎంచుకుని ఆ రంగాలలో కృషిచేసి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం యూన్సీ రాణి మాట్లాడుతూ పదవ తరగతి అనంతరం మనం ఎంచుకునే కోర్సు విషయంలో జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, కృష్ణార్జునరావు, శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పెనుబల్లిలో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభం

పెనుబల్లి, ఏప్రిల్ 01, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పెనుబల్లిలోని కెజిబివి పాఠశాలలో పాఠశాల విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యార్థం చెరుకూరి రామ సూర్యనారాయణ, రాధా బూరి విరాళంతో సోమవారం మోటార్ వెహికల్స్ ఇన్స్‌పెక్టర్ రాంబాబు చేతుల మీదుగా ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాలలో చదువుకుంటున్న తల్లిదండ్రులు లేని పిల్లలు 10 మందికి, నర్సింగ్ చదవబోయే 5 గురు విద్యార్థులకు రూ. 30 వేలు విలువచేసే దుస్తులను అందజేశారు. వాటర్ ప్లాంట్, దుస్తుల కొనుగోలుకు కావాల్సిన ఆర్థిక సహాయం అందించిన చెరుకూరి రామ సూర్యనారాయణ, రాధా, గంగ, బెల్లం శ్రీను, నర్సింహారావులను పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన విజీఎఫ్ ట్రస్ట్ చైర్మన్ ఆళ్ళ రంగారావు, ట్రస్ట్ మెంబర్లు బి. శ్రీను, నర్సింహారావు, కోటేశ్వరరావు,



నాగేశ్వరరావు, భద్రకాళిలకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ సీహెచ్. వెంకట రమణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామ కంఠం చెరువులను కాపాడండి



తల్లాడ, ఏప్రిల్ 01, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో గ్రామ కంఠం చెరువులను కాపాడాలని లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ నాయక్ అన్నారు. సోమవారం తల్లాడ మండల గ్రామాల పరిధిలో మండల అధ్యక్షుడు భూక్యా రవి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో దశరథ నాయక్ మాట్లాడుతూ స్థానిక నీటి కుంట, చెరువులు కొందరు ప్రబుద్ధులు బీఆర్ఎస్ హయాంలో కబ్జా చేసి పాస్ పుస్తకాలు పొందారని, అందులో చేపల చెరువులను నిర్మించి వక్ర మార్గంలో ఋణాలు పొందారని విశ్వసనీయ సమాచారం ఉందని కావున అధికారులు పరిశీలించి చెరువులను కాపాడాలని కోరుతూ ఈ సందర్భంగా తల్లాడ ఐబి అధికారి వి. శ్రీనివాసరావుకు మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బానోతు నందు నాయక్, భూక్యా శ్రీను నాయక్, ఎన్‌జిఓ మా రత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటి నిర్వాహకులు ఇస్నేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ తోటకూరి అంజమ్మకు ఘన సన్మానం

ఖమ్మం కల్చరల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:-

గౌరవ డాక్టరేట్ అవార్డ్ గ్రహీత తోటకూరి అంజమ్మకు సోమవారం ఘన సన్మానం చేశారు. సాయిగణేష్‌నగర్‌లోని మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా కార్యాలయంలో సన్మానోత్సవం జరిగింది. మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి జాతీయ చైర్‌పర్సన్ డాక్టర్ చలమాల హైమావతి మాట్లాడుతూ సామాజిక సేవలో తోటకూర అంజమ్మ పాత్ర ప్రశంసనీయమన్నారు. సేవలు మనముందు కొనసాగించాలని అనంతరం సాయి గణేష్ నగర్ కమిటీ ఆధ్వర్యంలో అంజమ్మను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కోట్ల శ్రీనివాసరావు కార్యదర్శి బైరెడ్డి నరేందర్‌రెడ్డి, కోశాధికారి గంధసిరి రమేష్, మద్దిరాల ప్రసాద్, పుల్లారావు, జోగారావు, వినోద, నాగమణి మాధవి, రుక్మిణి, దుర్గా ఎస్. శ్రీనివాసగౌడ్, కృష్ణయ్య, జీవశాస్త్ర ఉపాధ్యాయ రాష్ట్ర అధ్యక్షులు పెసర ప్రభాకర్‌రెడ్డి, బంజారా ఐలయ్య పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములను హుందాగా స్వీకరించాలి





తల్లాడ, ఏప్రిల్ 01, ప్రభాతవార్త

క్రీడాకారులు గెలుపోటములను హుందాగా స్వీకరించాలని తల్లాడ ఎస్సై కె. కొండలరావు అన్నారు. సోమవారం తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో ప్రీమియర్ లీగ్ (ఎన్‌పిఎల్) ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఎస్సై ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ యువత చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, గ్రామాభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళ్యాణపు కొండయ్య, వరి కొల్లి రమేష్, ఎన్‌పిఎల్ టోర్నమెంట్ నిర్వాహకులు సలీం, సుందర్, వంశీ, నెల్లూరి అనిల్, ఉదయ్‌కిరణ్, తరుణ్ సాయి, క్రికెట్ ప్లేయర్స్, అభిమానులు పాల్గొన్నారు.

## మొక్క బొర్రయ్యకు నివాళులు

తల్లాడ, ఏప్రిల్ 01, ప్రభాతవార్త



ఇటీవల మృతి చెందిన తల్లాడ పట్టణ కాంగ్రెస్ నాయకులు మొక్క బసవయ్య సోదరుడు మొక్క బొర్రయ్య దశదిన కర్మ సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఉద్యమ కారులు బొడ్డు వెంకటేశ్వ రరావు, దగ్గుల రఘుపతిరెడ్డి, పొట్టేటి జనా ర్ధన్‌రెడ్డి, గొడుగునూరి శ్రీనివాసరెడ్డి తదితరులు హాజరై బొర్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సత్తుపల్లి వార్త



సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## టిబి రహిత గ్రామ పంచాయతీలుగా మార్చుదాం



కల్లూరు, ఏప్రిల్ 01, ప్రభాతవార్త

2025 కెల్లా టీబీ రహిత తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని టిబి నోడల్ పర్సన్ శ్రీకర్, టిబి చికిత్స సూపర్‌వైజర్ వై. సురేష్ అన్నారు. కల్లూరు మండల పరిధిలోని వావ్యానాయక్ తండా గ్రామపంచాయితీలో సోమవారం జిల్లా టిబి నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు డాక్టర్ ఇస్రాత్ తస్నీం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో వృద్ధులకు దయాబెటిక్, బిపి పరీక్షలు నిర్వహించి వావా నాయక్ తండా గ్రామ ప్రజలకు టిబి వ్యాధిపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 2025 కెల్లా టీబీ రహిత తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, తల్లాడ ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలోని చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రతి గ్రామ పంచాయితీని టిబి ఫ్రీ పంచాయితీగా మార్చాలని, ప్రతి గ్రామ పంచాయితీలో టీబీ లక్షణాలున్న వారి నుండి కళ్లె నమూనాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ టిబి వ్యాధిపై అవగాహన కలిగి ఉండి స్వచ్ఛందంగా ముందుకొచ్చి టీబీ వ్యాధి లక్షణాలున్న వారు ప్రతి ఒక్కరు కళ్ళె పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టీబీ వ్యాధికి సంబంధించిన మందులు పరీక్షలు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబి ల్యాబ్ సూపర్‌వైజర్ ఆర్. సంజీవ్‌కుమార్, పంచాయితీ సెక్రటరీ ముత్తారావు, నర్సింగ్ ఆఫీసర్ సదా, ఆశా కార్యకర్త రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



కల్లూరు, ఏప్రిల్ 01, ప్రభాతవార్త

మండల పరిధిలోని పుల్లయ్య బంజర్‌లో గల శ్రీశ్రీ కాశ్మీర మహా పుణ్యక్షేత్రం నందు భక్తులకు త్రాగునీటి సౌకర్యం దృష్ట్యా చల్లని మినరల్



వాటర్‌ను అందించేందుకు గాను ఆలయ కమిటీ సభ్యులు సుమారు రూ. 10 వేల ఖర్చుతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ సౌకర్యాన్ని సోమవారం కల్లూరు ఎస్సై షాకీర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు కిష్టంశెట్టి ఏడుకొండలు, పెద్దబోయిన నరసింహారావు, మాడిశెట్టి శ్రీనివాసరావు, బుర్రి వీరయ్య, బోబోలు లక్ష్మయన్య, పెద్దబోయిన వెంకటేశ్వర్లు, బండెల రాధాకృష్ణమూర్తి, అబ్బూరి శ్రీధర్‌రావు, రాచబంటి శ్రీనివాసరావు, బుర్రి లక్ష్మయ్య, పెద్దబోయిన వెంకన్న, పెద్దబోయిన శివకృష్ణ, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులుగా బట్టు దేవ్‌సింగ్ నియామకం



*కామేపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల ఎన్ఎస్‌యుఐ (నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా) అధ్యక్షులుగా గరిడేపల్లి గ్రామానికి చెందిన బట్టు దేవ్‌సింగ్ నియమితులైయ్యారు.రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఈ మేరకు నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు.అట్టి నియామక పత్రాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి దేవ్‌సింగ్‌కి సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా శాలువా కప్పి సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.మండల అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, జిల్లా అధ్యక్షులు ఎడ్లపల్లి సంతోష్‌కి దేవ్‌సింగ్ కృతజ్ఞతలు తెలిపారు.సంఘ అభివృద్ధికి,విద్యార్థుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ పథకాలను యువజనుల ద్వారా ప్రతి ఒక్కరికి తెలియజేసి చైతన్యపరచడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి సొసైటీ తాత్కాలిక చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మత్రునాయక్, బట్టు నాసునాయక్, మాజీ సర్పంచ్ రామ్‌జీనాయక్, యువజన కాంగ్రెస్ నేత బోడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నవోదయలో సీటు సాధించిన గీతాంజలి విద్యార్థి



*కామేపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*

కామేపల్లి గీతాంజలి విద్యాలయం విద్యార్థి ధరావత్ జస్వంత్ నవోదయలో సీటు సాధించారు.దీంతో జస్వంత్‌ను ఆ విద్యాలయం కరస్పాండెంట్ అమిరినేని దయానంద్, ఉపాధ్యాయుల బృందం సోమవారం అభినందించి ప్రతిభను ప్రశంసించారు.

# మోటార్ సైకిల్ ఢీ: యువకునికి తీవ్ర గాయాలు

*కామేపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*



మోటార్ సైకిల్ ఢీ కొట్టడంతో యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం మద్దిగూడెం స్టేజి వద్ద సోమవారం చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు... స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.....ఖమ్మం నుండి ఇల్లెందు వైపు వెలుతున్న మోటార్ సైకిల్ అదుపు తప్పి ఢీ కొట్టడంతో ఖమ్మం రూరల్ మండలం మంగలిగూడెంకు చెందిన యువకుడు హరీష్ తీవ్రంగా గాయపడ్డాడు.గాయపడిన యువకుడ్ని స్థానికులు 108లో చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహోత్సవ వేడుకలు ఆరంభం

*కామేపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామంలో శ్రీ రామ లింగేశ్వరస్వామి ఆలయంలో 4రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో వైభవంగా నిర్వహించనున్న ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు సోమవారం ఆరంభమైయ్యాయి.తొలిరోజు యాగశాలకు మామిడి తోరణాలు కట్టి సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. మంగళవారం యాగశాల ప్రవేశం, అఖండ దీపస్థాపన, అంకురార్పణ, ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ ప్రతినిధులు తెలిపారు.భక్తులు, పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఎన్నికల కోడ్ నేపథ్యంలో చెన్నారం రేషన్ డీలర్ సస్పెండ్

*నేలకొండపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*

చెన్నారం గ్రామ ప్రభుత్వ చౌకదుకాణం డీలర్ బట్టపోతుల కిరణ్ సస్పెండ్ అయ్యారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపధ్యంలో చెన్నారం ప్రభుత్వ చౌకదుకాణం డీలర్ బట్టపోతుల కిరణ్ వ్యాట్స్‌అప్‌లో రాజకీయ పరమైన పోస్టింగ్‌లు పెట్టారని ఎన్నికల కమీషన్ సివిజిల్‌కు కొందరు ఫిర్యాదు చేసారు. దీంతో చెన్నారం డీలర్‌ను సస్పెండ్ చేస్తూ ఖమ్మం ఆర్‌డిఓ ఆదేశాలు జారీ చేసారు. చెన్నారం ప్రభుత్వ చౌకదుకాణం డీలర్ బాధ్యతలను మంగ్రాజుపల్లి ప్రభుత్వ చౌకదుకాణం డీలర్ నెల్లూరి శ్రీనివాసరావుకు అప్పగిస్తూ సోమవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ గౌరీశంకర్ ఆదేశాలు ఇచ్చారు.

# గురుకుల పాఠశాలల విద్యార్థుల సమస్యల పై ఉద్యమించాలి



*నేలకొండపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ గురుకుల పాఠశాలల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పై ఉద్యమించాలని టిజిపిఏ జిల్లా ఇంచార్జ్ కోటా లోకేష్ పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి నందు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కోటా లోకేష్ మాట్లాడుతూ తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ 2016న ఏర్పడిందని ఆయన అన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ గురుకులాల భద్రత, మన బాధ్యత అనే నినాదంతో ఉద్యమిస్తున్నట్లు ఆయన చెప్పారు. గురుకులాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా పోరాడాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటి అధ్యక్ష,కార్యదర్శులుగా యాతాకుల శ్రీనాథ్, భూక్య సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షులుగా చేకూరి జ్యోతి, చిలకల లింగయ్య, చిర్ర భాగ్యమ్మ, చేకూరి పుల్లయ్య, కోశాధికారిగా మల్లెల లాలుతో పాటు మరి కొంత మందితో కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో టిపిజిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరకాల విజయకుమారి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి మొండితోక ఈదయ్య, జాయింట్ సెక్రటరి గోవిందరాజు, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు పెద్దపాక వెంకటేశ్వర్లు, జిల్లా మాజీ అధ్యక్షుడు గొల్లమందల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



*కామేపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం బండిపాడు గ్రామానికి చెందిన గుగులోత్ బావ్ సింగ్ విజయల కూతురు ఐశ్వర్య లోకేష్ ల వివాహానికి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సోమవారం హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గుగులోతు లాల్‌సింగ్ ,ఎలిహెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, గుగులోతు బాసు, గుగులోతు కిషన్, తిమట్ల అనిల్,గుగులోతు రాకేష్,జటోత్ రామ, జాటోతు శ్రీరామ్, గుగులోతు క్రిష్ణ, జాటోతు సుక్కో, కన్నెబోయిన బిక్షం, కుర్సం రవి, కుర్సం రామమూర్తి, కనబోయిన వెంకట్రాం, గుగులోతు పంతులు, గుగులోతు వస్రం, ముత్తెబోయిన సురేష్, ముత్తెబోయిన సత్యనారాయణ, కురసం నాగేశ్వరరావు, గుగులోతు లచ్చిరాం, గుగులోతు కృష్ణ, గుగులోతు రమేష్, కురసం సుధాకర్, గుగులోతు సక్రు, గుగులోతు రామారావు, ముత్తెబోయిన నాగరాజు. తిమ్మట్ల వెంకన్న, బోల్ల కృష్ణ, మేకల మల్లికార్జునరావు, సందీప్, బానోతు సక్రు,బానోత్ రాజు,గుగులోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# పార్టీ మారిన రోజునే ఎమ్మెల్యే, ఎంపి పదవులను రద్దు చేయాలి: మారిశెట్టి

*నేలకొండపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*



దేశంలో అనేక రాజకీయ పార్టీలు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయని, ఇది సరైన పద్దతి కాదని, పార్టీ మారిన రోజుననే సదరు ఎమ్మెల్యే, ఎంపి పదవులను రద్దు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాలని నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. సోమవారం నేలకొండపల్లి నందు విలేకరులతో మారిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఒక రాజకీయ పార్టీలో అనేక పర్యాయాలు ఉన్నత పదవులను అనుభవించి అధికారం కోల్పోగానే తన వ్యక్తి గత స్వార్థం కోసం ఏరాజకీయ పార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీలోకి ఫిరాయించడం ఎంత వరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపిని ఎదుర్కొనే శక్తి కమ్యునిస్టు పార్టీలకే ఉందని ఆయన చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు గద్దెదింపాలని ఆయన కోరారు.

# కాషాయికరణ, కార్పోరేట్ విద్యకు వ్యతిరేకంగా ఉద్యమించండి




*నేలకొండపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*





కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కాషాయికరణ, కార్పోరేటీకరణ విద్యకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొనుకుల సుధాకర్ పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ 35వ మహసభలు ఘనంగా నిర్వహించారు. ఈ మహసభల సందర్భంగా ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ జండాను జిల్లా అధ్యక్షుడు పొనుకుల సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన మహసభలో ముఖ్యఅతిధి పొనుకుల సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం విద్య విధానంలోకి మతోన్మాదాన్ని చొప్పించి విద్యార్థులను ప్రక్కదారి పట్టిస్తోందని ఆయన ఆరోపించారు. బిజెపి మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా విద్యార్థులు తిరుగుబాటు చేయాలని ఆయన చెప్పారు. సమాజం పట్ల బాధ్యత, గౌరవం, విలువలు పెంచే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దవలసిన అవసరం ఉందని ఆయన చెప్పారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా పోరాడాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటి అధ్యక్షుడుగా గెద వరుణ్‌కుమార్, కార్యదర్శిగా చాపల వెంకటేష్, ఉపాధ్యక్షులుగా హరీష్, రాజ్‌కుమార్, తెల్లగొర్ల ప్రవీణ్, ఉమామహేష్, సహయ కార్యదర్శులుగా షేక్.మౌలానా, విష్ణు, దుర్గాభవాని, షేక్.నజీమాలతో పాటు మరొక 21 మందిని కమిటి సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు బోద వెంకట్, బోళ్ళ నాగరాజు, శ్రీను పాల్గొన్నారు.

# చెరువును మింగినా.. కన్నెత్తి చూడరా!





**చెరువు అక్రమార్కునికి అధికారుల అండదండలు!**

**రూ. లక్షల్లో చేతులు మారాయంటూ ఆరోపణలు**

**చెరువుకు సైతం పాస్ పుస్తకాలు జారీ చేసిన దుస్థితి**

**నడి చెరువులో పెన్సింగ్ వేసి ఆక్రమించుకున్న అక్రమార్కులు**

**కన్నెత్తి చూడని ఉన్నతాధికారులు...**

**చింతకాని, ప్రభాతవార్త :**

"రాజుల సొమ్ము రాళ్ళపాలు" అయినట్లు ప్రభుత్వ భూములు, చెరువులు అక్రమార్కులకు వరంగా మారాయి.... అక్రమ కబ్జాదారులతో రెవిన్యూ అధికారులు చేతులు కలిపి తిమింగలంలా రూ. లక్షలను జేబుల్లో నింపుకొని "సద్ది అన్నం తిన్నోడికి తోటోడి ఆకలి తెలయదనే"తరహాలో యమ దర్జాగా మౌనందాల్చిన పరిస్థితులను ఏర్పంచి ప్రభుత్వ చెరువుకు సైతం పాస్ పుస్తకములు జారీ చేసిన రెవిన్యూ అధికారుల బాగోతం బట్టబయలు అయింది. వివరాలోకి వెళితే మండల పరిధిలోని వందనం గ్రామ శివారులో గంగమ్మ దేవాలయంకు ఆనుకొని పొనుగు చెరువు ఉంది. ఈ చెరువు రెవిన్యూ రికార్డులో 70,71 సర్వే నెంబర్లలో పునుగు చెరువు ఉందని తేటతెల్లమైంది. ఈ చెరువు యొక్క విస్తీర్ణం మొత్తం సుమారు 52ఎకరాల వరకు ఉంటుందని, దీని ఆయకట్టు కూడా వందల ఎకరాలు ఉందని చెరువు సొసైటీ సభ్యులు పేర్కొన్నారు. అయితే 52ఎకరాలు ఉండవల్సిన పునుగు చెరువు కాస్త 5,6ఎకరాలకు మాత్రమే పరిమితమై చెరువు సగానికి పైగా కబ్జాకి గురైందని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. కాగా సదరు 52ఎకరాల విస్తీర్ణంలోని చెరువు ఆయకట్టులోని భూమిని ఖమ్మం పట్టణానికి చెందిన ఓ ప్రముఖ వైద్యుడు, తనయులు, సంబంధికులు చెరువు లోతట్టుతో పాటు గర్భంలో సగానికి పైగా ఆక్రమించుకొని, దర్జాగా ఆ భూమిలో తోటల పెంపకానికి సిద్ధమైయ్యారు. ఇది ఇలా ఉండగా.... నిబంధనలను తుంగలో తొక్కి ఆక్రమించుకున్న చెరువుకు రూ. లక్షల్లో రెవిన్యూ అధికారులకు ముట్టజెప్పి పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయించుకున్నారని బహిరంగగానే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతే కాకుండా ఆక్రమదారుడు నడిచెరువులో ఇనప రాళ్ళతో పెన్సింగ్ చేసి యమ దర్జాగా కొబ్బరి తోట ఎదురు చెట్లు వేశాడంటే ఆయన బరితెగింపుకు అధికారుల సహకారం ఎంత వరకు ఉందో.. దీన్ని బట్టి చూస్తే అధికార వ్యవస్థలను ఏ విధంగా మభ్యపెట్టి మాయ చేయడం జరిగిందో, ఆ మాయల మాటున లబ్ది పొందిన అధికారులు నిస్సిగ్గుగా ఏ విధంగా మద్దతు పలికారనేది అర్ధమౌతుంది. కలెక్టర్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న ఈ వందనం గ్రామంలోని పునుగు చెరువు పెరుగుతున్న రియల్ ఎస్టేట్ భూమితో రూ. కోట్లల్లో రేట్లు పలకడంతో చెరుదును కబ్జా చేసేందుకు ప్రయత్నంగానే అనేక మంది బడా బాబుల కన్ను పడింది. ఖమ్మం పట్టణ ప్రముఖులు వందనం గ్రామ పరిసర గ్రామాలలో వందల ఎకరాల్లో భూములను కొనుగోలు పేరుతో కొన్నది కొంత అన్యాక్రాంతం చేసింది మరీంత అన్న రీతిలో కొబ్బరి తోటలు, ఇతర తోటలు వేశారు. సదరు చెరువు కింద ఆయకట్టు భూములకు సాగునీటిని అందించకుండా భూములను ఎండిపోయేలా చేస్తున్న చర్యలను అటు రెవిన్యూ అధికారులు కానీ, ఇరిగేషన్ అధికారులు ఇంత జరుగుతున్నా కానీ కనీసం కన్నెత్తి చూడకపోవడం పై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ప్రభుత్వ కాలంలో " కంచె చేను మేసిందన్న" చందంగా కొనసాగిన వ్యవహారాలలో ఇదొక అవినీతి అంశంగా రైతులు రాజకీయ పక్షాలు విమర్శలు చేస్తుండడం గమనార్హం. జిల్లాలో లోపాయి కారితనంగా రూ. కోట్లు విలువలు చేసే భూములను ఒకరిద్దరు బడా ప్రజాప్రతినిధులు వారి అనునాయులకు కట్టపెట్టేందుకు ప్రభుత్వం పేద మధ్య తరగతి వర్గాలకు బానటూగా ఉండేందుకు విడుదల చేసిన జీవో నెంబర్ 58,59లతో ఏ మేరకు అవినీతికి దారి తీశారన్నది తెలిసిందే. దీనికి ఏ మాత్రం తీసి పోనీ విధంగా ఏకంగా చెరువునే కనపడకుండా చేసేందుకు జరుగుతున్న చర్యలను అడ్డుకోకపోగా, భాజాప్తుగా పట్టాదారు పాసు పుస్తకాలు కూడా అందే (పొందే) విధంగా ఆక్రమణదారులకు అధికారులు వంతు పాడారో.... ఏ స్థాయిలో తాయిలాలు చేతులు మారి ఉంటాయోనని గ్రామస్తులు బహిరంగంగానే ఆరోపణలు,విమర్శలు చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికినీ ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఉన్నతాధికారులో విచారణ నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమణల (కబ్జా)కు పాల్పడిన వారిపై కొరడ ఝులిపించి అక్రమార్కునికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అలాగే పునుగు చెరువును రక్షించాలని రైతులు, గ్రామస్తులు , పలువురు కోరుతున్నారు.






## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరస్తులకు చెక్

**-భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఇటీవల భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ పిలుపునిచ్చిన నేపథ్యంలో ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ సీసీ కెమెరాలు ఏర్పాటు యొక్క ఆవశ్యకతపై పట్టణంలో అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. దీంతో స్పందించిన ఆటో యూనియన్ నాయకులు, ఇండస్ట్రియల్ యూనియన్ నాయకులు, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 32 సీసీ కెమెరాలకు సహకారం అందించడంతో పట్టణంలోని 32 సీసీ కెమెరాల ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారు. ఈ సందర్బంగా సోమవారం స్థానిక ట్రాఫిక్ పోలీసు స్టేషన్ నందు నూతన సీసీ కెమెరాలను ఏఎస్పీ పరిశీలించి అనంతరం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఆటో యూనియన్ నాయకులు, ఇండస్ట్రియల్ యూనియన్ నాయకులను అభినందించారు. పరితోష్ మాట్లాడుతూ .. పట్టణంలోని ప్రముఖులు, వ్యాపారస్తులు, తదితరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇది ఈ రోజు మాత్రమే కాకుండా ఈ కార్యక్రమం అనేది ఒక నిరంతరం ప్రక్రియగా ఉంటుందని తెలిపారు. ప్రజలను చైతన్య పరిచి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తున్న ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్, టౌన్ ఎస్సైలు వి.వి.ఎన్.రావు, విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే మంచినీటి సమస్య

**-మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



గత టీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటింటి నల్లా ద్వారా మంచినీరు ఇస్తామని వేలకోట్లు రూపాయలు అప్పులు చేసి ప్రజలకు త్రాగునీరు అందించడంలో విఫల మైందని గత ప్రభుత్వం చేసిన తప్పిదాలకు దుమ్ముగూడెం మండలంలోని పలు మారుమూల గ్రామాల్లో మంచినీటి సమస్య ఏర్పడిందని భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆరోపించారు. దుమ్ముగూడెం మండల అభివృద్ధి కార్యాలయం ముందు పలు గ్రామాలకు చెందిన ప్రజలు మంచినీళ్ళు ఇవ్వండి ... దాహార్తిని తీర్చండి మహాప్రభు అంటూ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఇంటింటికి నల్లా ఇస్తామని గత ప్రభుత్వం అప్పులు చేసి ప్రజల నెత్తిన అప్పుల పాటు చేసి ఏప్రిల్ ఫూల్‌ను చేసిందని ఆయన దుయ్యబట్టారు. దుమ్ముగూడెం మండలంలోని పలు మారుమూల గ్రామాల్లోని మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందడం లేదని, ఖాళీ నల్లాలు దర్శనం ఇస్తున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు వెల్లని ప్రాంతాలకు కొత్తపైపులైన్ నిర్మించి ఆదివాసీ గ్రామాల్లో త్రాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీవో ముత్యాలరావుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎంపీవో ముత్యాలరావు వారికి హామీ ఇస్తూ మండలంలోని త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడతామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని వినీల్, పీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చింతిరాల రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల శోభన్‌బాబు, తోటమళ్ళ సుధాకర్, ఎంపీటీసీ తెల్లం భీమరాజు, మడ్డి వనజ, పూజారి సూర్యచంద్రరావు, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు కనుబుద్ది దేవా, మడకం చంద్రశేఖర్, తెల్లం హరి, పిలకా వెంకటరమణారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# పోలీసులపై దాడి సంఘనలో 20 మంది గిరిజనుల అరెస్ట్

**సత్తుపల్లి, ఏప్రిల్ 01, ప్రభాతవార్త:**

అటవీశాఖ భూమి విషయంలో రెండు గిరిజన వర్గాల మధ్య జరిగే వివాదాన్ని సర్ది చెప్పడానికి వెళ్లిన పోలీసులపై దాడి చేసిన సంఘటన ఖమ్మంజిల్లాతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ఖమ్మం జిల్లా , సత్తుపల్లి మండలం, బుగ్గపాడు పంచాయతీలోని చంద్రాయపాలెం గ్రామంలోని వన సంరక్షణ సమితికి (వీఎస్ఎస్) చెందిన 25 ఎ కరాల ఖాళీ స్థలంలో చంద్రాయపాలెం గిరిజనులకు మరియు బుగ్గపాడు, రుద్రాక్షపల్లి, గాంధీనగర్ గ్రామ గిరిజనుల మధ్య వివిదాం నడుస్తుంది. ఈ వివాద విషయమై పోలీసులకు సమాచారం అందించడంతో సత్తుపల్లి సిఐ టి . కిరణ్‌తో పాటు మరో నలుగురు కానిస్టేబుళ్ల సంఘటనా ప్రదేశం వద్దకు చేరుకొని ఒక వర్గం ప్రజలకు సర్ది చెప్పే ప్రయత్నం చేస్తుండగా పోలీసులపై కర్రలతో మరియు కొందరు చేతులతో సిఐ కిరణ్ పై, కానిస్టేబుళ్లపై దాడి చేసిన సంఘటన ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమైంది. విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై బుగ్గపాడు, రుద్రాక్షపల్లి, గాంధీనగర్‌లకు చెందిన గిరిజనులు దాదాపు 20 మందిని పోలీసులు గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసి సోమవారం రాత్రి పోలీసులు రిమాండ్‌కు పంపినట్లు తెలిసింది. ఈ దాడి వెనుక ప్రధానంగా ముగ్గురు వ్యక్తులు కీలక పాత్ర పోషించారని, చంద్రాయపాలెం గిరిజనుల ఫిర్యాదు మేరకు బుగ్గపాడు, సరోజినిపురం గ్రామాలకు చెందిన ఇద్దరు పాత్రదారులైన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిసింది. మరో ఒక వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ అటవీభూమికి సంబంధించిన వివాదం దాదాపు 13ఏళ్లగా పై గ్రామాలకు చెందిన ఇరు వర్గాల గిరిజనులకు తరచూ అప్పుడప్పుడు చిన్న చిన్న వివాదాలు జరుగుతున్నప్పటికీ ఎప్పుడూ ఈ విధంగా ఆదివారం జరిగిన ఘటనలా తీవ్ర స్థాయిలో జరగలేదు.పోలీసులపై గిరిజనులు దాడి చేసిన సంఘటన తెరపైకి రావడంతో ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమైంది.ఈ ఘటనలో పోలీసులు బుగ్గపాడు , రుద్రాక్షపల్లి, గాంధీనగర్‌కు చెందనటువంటి దాదాపు 30 మందికి పైగా గిరిజనులపై పోలీసులు కేసులు నమోదు చేసినట్లు తెలిసింది. ఇందులో సోమవారం రాత్రి సుమారు 20 మందిని పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్‌కు పంపగా, మరి కొంత మంది గిరిజనులను పోలీసులు గుర్తిస్తున్నట్లు సమాచారం. వారిని కూడా రెండు మూడు రోజుల్లో కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్‌కు పంపినట్లు తెలిసింది.

# అందరూ ఐక్యంగా ఉండి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

### రెండు మండలాల కాంగ్రెస్‌కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే

*సత్తుపల్లి, ఏప్రిల్ 01, ప్రభాతవార్త:*
వచ్చే నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థిని అధిష్టానం ఎవరిని ప్రకటించినా అందరూ ఐకమత్యంగా ఉండి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఎమ్మెల్యే డా.మట్టా రాఘమయి దయానంద్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక లక్ష్మీ ప్రసన్న పంక్షన్ హాలులో సత్తుపల్లి, వేంసూరు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పార్లమెంట్ ఎన్నికల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ సోమవారం పాల్గొని పై విధంగా అన్నారు. కార్యకర్తలందరూ కూడా వర్గ విబేదాలకు తావులేకుండా అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా నన్ను ఏ విధంగా గెలిపించారో వచ్చే నెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గం నుండి 50 వేల మెజార్టీ సాధించే విధంగా అందరూ ఐక్యమత్యంగా ఉండ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, సత్తుపల్లి వేంసూరు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, సోమిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలరాణి, బిసి సంక్షేమ సంఘం జిల్లా అ ధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకరరావు, చల్లగుళ్ల నర్సింహారావు, కిలారి వెంకటేశ్వరరావు, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, ఎండి. కమల్‌పాషా, బత్తుల భరత్, గోలి శ్రీనివాసరెడ్డి, బండి గురునాథరెడ్డి, వెల్ది జగన్మోహన్‌రావు, ఫైజుద్దీన్, కొత్తగూడెం ఏరియా జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, కె. ధనుజయ్, రెండు మండలాలకు చెందిన కార్యకర్తలు మరియు అభిమానులు , తదితరులు పాల్గొన్నారు.





## సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్ సత్వరమే పూర్తి చేయాలి



*కార్పొరేషన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:-*
నగరంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటి సమావేశం కామ్రేడ్ అడెపు కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పెరబోయిన వెంకన్న గోస్ పుల్లయ్యలు మాట్లాడుతూ కార్మికులకు ఇస్తున్న ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ తక్కువగా వస్తుందని అది జీవించటానికి సరిపోదని ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ పెంచాలని దేశవ్యాప్తంగా కార్మికులు కోరిన సిబిటి సిఫారసు చేసిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు.కనుక ఈపిఎఫ్ పెన్షన్ పదివేల రూపాయలకు పెంచి ఇవ్వాలని అన్నారు.భవన నిరా ్మణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా ఇస్తున్నటువంటి బెనిఫిట్స్‌ను పెంచాలని పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బెనిఫిట్స్‌ని తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కోటేశ్వరరావు లెనిన్, ప్రభాకరు కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కవి రచయిత దివ్యమూర్తికి అనేక ప్రశంసాపత్రాలు

*కార్పొరేషన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:-*
సాహిత్య తపస్వి ప్రముఖ కవి రచయిత తాటిపాముల దివ్యమూర్తి అనేక సంవత్సరాలుగా పాటలు వ్రాస్తూ తన గానంతో ఎంతో మందిని అలరించాడు. ఆకాశంలో విహరిస్తూ చందస్సులు వ్యాకరణం లేకుండా సామాన్య ప్రజలు శ్రామికులు కార్మికుల సంక్షేమం కోసం పరితపించిన వ్యక్తిగా సమసమాజ స్థాపనకు విప్లవబీజాలు నాటిన తన రచనతో నేటి తరానికి



స్పూర్తిదాయకంగా నిలిచారు.గత కొద్ది సంవత్సరాలుగా పాటలను వ్రాస్తూ మంచి మధురమైన కంఠంతో పాటలు పాడుతూ దూర ప్రాంతాల్లో గేయ రచయితల పోటీల్లో పాల్గొని ప్రశంసా పత్రాలను అందుకున్నారు. తాను తన కలం చేత సొంతబానితో పాటలను వ్రాస్తూ తన ప్రస్తావాన్ని కొనసాగిస్తున్నారు.కవులకు,కళాకారులకు,రచయితలకు హైద్రాబాద్‌లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఈ సందర్భంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో దివ్యమూర్తి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. దివ్యమూర్తి ఖమ్మంనగరంలోని ముస్తాఫానగర్ ప్రాంతంలో గల నిమ్మతోట ఏరియాలో సమస్యలను భుజాన వేసుకొని వాటి పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధులకు వెంట తిరిగి సమస్యలను పరిష్కరిస్తాడు.

## మద్దిశెట్టి సామేల్‌పై అక్రమ కేసులు అప్రజాస్వామికం

### అమాయక గిరిజనులపై పోలీసుల దాడులు సరైంది కాదు

### సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి పోడు భూముల వ్యవహారం తేల్చాలి

### విలేకర్ల సమావేశంలో టిపిసిసి ప్రచార కమిటి రాష్ట్ర సమన్వయ కర్త మద్దిశెట్టి అజయ్‌బాబు

*ఖమ్మం ప్రభాతవార్త:-*
పోడు భూముల వ్యవహారంలో గిరిజనులపై పోలీసులు సాధించిన దమనకాండ సరైంది కాదని, ఈ గొడవకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ మద్దిశెట్టి సామేల్ అని భావించి అతనిపై పోలీసులు అక్రమ కేసులు బనాయించారని ఇది అప్రజాస్వామికమైన చర్య అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ప్రచార కమిటి రాష్ట్ర సమన్వయ కర్త మద్దిశెట్టి అజయ్‌బాబు అన్నారు.ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలోని చంద్రాయపాలెం, బుగ్గపాడు గ్రామంలో పోడుభూముల కోసం జరిగిన గోడవల్లో రెండు గిరిజన వర్గాలు గొడవపడ్డాయని వాటిని శాంతింపచేసేందుకు వచ్చిన పోలీసులు గొడవను ఆపాల్సి ఉండగా అమాయక గిరిజన మహిళలపై చెయ్యి చేసుకొని దుర్భాషలాడారని ఆరోపించారు.ఈ నేపథ్యంలో జరిగిన గొడవల్లో గిరిజనులు అగ్రహానికి గురై పోలీసులపై దాడికి దిగారని ఈ ఘటన జరిగినప్పుడు గాని, జరగక ముందు గాని, అనంతరం గాని అక్కడ కాంగ్రెస్ పార్టీ నాయకులు సామేల్ అక్కడ లేరని ఆ విషయాన్ని పోలీసులు గమనించాలని తెలిపారు.ఫారెస్ట్ అధికారుల చేత ఫిర్యాదు వ్రాయించి ఉద్దేశ్య పూర్వకంగా గిరిజనులకు దశాబ్దకాలంగా అండగా నిలుస్తున్న సామేల్‌పై అక్రమంగా అన్యాయంగా కేసులు నమోదు చేసి అక్రమ అరెస్టులు చేయడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. గిరిజన మహిళపై విచక్షణ రహితంగా పోలీసులు దాడులు చేయడమే కాకుండా వారి పట్ల అమానుషంగా ప్రవర్తించి మహిళలు అని చూడకుండా పోలీసులు ఎక్కడ పడితే అక్కడ పోలీసులు చేతులు వేస్తూ పురుసపదజాలంతో దూషిస్తూ మహిళలను అగౌరవ పర్చారని అందుకే గిరిజన మహిళలు తిరగబడి ప్రతిదాడి చేశారని తెలిపారు.ఈ గొడవకు ఎటువంటి సంబంధం లేని మద్దిశెట్టి సామేల్‌పై ఉద్దేశ్యపూర్వకంగా పోలీసులు అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం సరైన పద్దతి కాదన్నారు. గొడవకు రెండు గిరిజన వర్గాల మద్య జరిగితే పోలీసులు అతి ఉత్సాహాన్ని ప్రదర్శించి గిరిజన గ్రామంపై దాడికి పాల్పడి ఇష్టానుసారంగా కేసుతో సంబంధం లేని వారిపై కేసులు బనాయించడం సరైన పద్దతి కాదన్నారు.న్యాయ విచారణ కమిటి వేసి నిజనిజాలు తెలుసుకొని సంబంధిత పోలీస్ అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అజయ్‌బాబు డిమాండ్ చేశారు.ఆరెస్ట్ చేసిన వారిని రాత్రనక రహస్యంగా దాచి చిత్రహింసలకు గురిచేశారని పోలీసుల వ్యవహార తీరు ప్రజాస్వామ్య వాదులను, ప్రజలను విస్మయానికి గురిచేశాయని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ఆరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని కేసుతో సంబంధం లేని మద్దిశెట్టి సామెల్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ విలేకర్ల సమావేశంలో నవీన్‌నాయక్,దరావత్ లక్ష్మి,రచ్చా సుజాత,లకావత్ లలిత తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి - ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్



*కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:*
ఎండలు ముదురుతున్నందున హాస్టల్‌లో ఉండి చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారమైన ఆహారంతో పాటు ఆరోగ్యపరంగా వారికి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ అన్నారు. సోమవారం పాల్వంచలోని కిన్నెరసాని బాలుర ఆశ్రమ పాఠశాలను ఉమ్మడి ఖమ్మం జిల్లా శిక్షణ కలెక్టర్ యువరాజ్ మర్మాడ్‌తో కలిసి ఆయన సందర్శించారు. పాఠశాలలోని తరగతి గదులు, వంటశాలను, డైనింగ్ హాల్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.



ఒక్కపూటే తరగతులు నడుస్తున్నందున మద్యాహ్నం పూట పిల్లలను ఎవరిని బయటికి పంపించవద్దని అన్నారు. ప్రతీ రోజు పిల్లలకు ఓఆర్ఎస్ కలిపిన నీటిని తాగించాలని అన్నారు. సాయంత్రంకు వాతావరణం చల్లబడిన తర్వాత పిల్లలకు ఆటలు ఆడించాలని అన్నారు. పాటశాలల్లో మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చందు, ఉపాధ్యాయులు రవి, సురేష్, పీఈటీలు, వీరన్న, వాసు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బంది ఈవీఎం, వీవీప్యాట్ల వినియోగంపై అవగాహన - ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్



*కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:*
పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఈవీఎం, వీవీప్యాట్ల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని ఐటీడీఏ పీవో



ప్రతీక్‌జైన్ అన్నారు. సోమవారం పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో జరుగుతున్న ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ల శిక్షణా తరగతులను, అసెంబ్లీ కాన్‌స్టెన్సీ లెవల్ మాస్టర్ ట్రైనీలు ఎన్నికల విధులకు హాజరైన సిబ్బందికి ఇస్తున్న శిక్షణను ఆయన పరిశీలించారు. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి ఫారం 12, ఫారం 12ఏ లను శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేఉ కేంద్రాల్లో అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఏఈఆర్‌వో రాఘవరెడ్డి, నోడల్ ఆఫీసర్ బాబురావు, తహసీల్దార్ ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.